# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 5, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## భక్తిశ్రద్ధల నడుమ గణేష్ నవరాత్రిఉత్సవాలు జరుపుకోవాలి



2లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

# నకిలీ సర్టిఫికెట్ల గుట్టురట్టు



2 లో..

- తహాశీల్దార్ సంతకంలో నకిలీ సర్టిఫికెట్లు జారీ
- సర్టిఫికెట్ రెన్యూవల్‌లో బయటపడ్డ భాగోతం
- పోలీసులకు తహాశీల్దార్ ఇక్బాల్ ఫిర్యాదు
- విచారణలో వెలుగుచూసిన నకిలీల దందా
- నకిలీ ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 8 మందిని అరెస్టు చేసినట్లు ప్రకటించిన ఏసీపీ నందిరాం నాయక్

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త: వరంగల్ కేంద్రంగా నకిలీ ధ్రువపత్రాల గుట్టురట్టయింది. తహాశీల్దార్ సంతకాలతో అంగడి సరుకుల్లా సర్టిఫికెట్లు విక్రయించే ముఠా ఎట్టకేలకు కటకటాలపాలైంది. వరంగల్‌లో గత కొంతకాలంగా నకిలీ సర్టిఫికెట్ల దందా కొనసాగుతుండగా కాస్త ఆలస్యంగా రెవెన్యూ యంత్రాంగం కళ్ళు తెరిచింది. సర్టిఫికెట్ రెన్యూవల్‌లో భాగంగా నకిలీ ధ్రువపత్రం తహాశీల్దార్ ఇక్బాల్ దృష్టికి రాగా ఆయన మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ ప్రారంభించగా ఫోర్జరీ సంతకాల ముఠా డొంకంతా కదలింది.వివరాల్లోకి వెళితే పస్తం సతీష్ వరంగల్ జిల్లా, ఎనమాముల గ్రామంలో వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. అట్టి వ్యాపారానికి సర్టిఫికెట్ రెన్యూవల్ అవసరమై వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ని సంప్రదించగా సర్టిఫికెట్ పరిశీలించిన తహాశీల్దార్ నకిలీ అనీ తేల్చారు. ఇట్టి విషయాన్ని మట్వాడ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మొత్తం కూపి ..

## మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబ్ మృతి





2లో..

- మంగళవారం దంతెవాడ జిల్లా ఎదురుకాల్పుల్లో మృతి
- సౌత్ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు
- అతని పై రూ .25 లక్షల రివార్డు
- ధృవీకరించిన చత్తీస్‌గఢ్ ఐజి సుందర్ రాజన్

ములుగు క్రైం,ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలోని కోహగావ్ పురంగోల్ అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజన్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ మీడియాకు తెలిపారు. అందులో ఆరుగురు మహిళలు ఉన్నారన్నారు. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ రణధీర్ సైతం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదికలు సిద్ధం చేయాలి

- బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



16వ పేజీలో...

## భారీ వర్షాల కారణంగా ఆర్టీసి వరంగల్ రీజియన్‌కు 1.50 కోట్లు నష్టం



16లో..

- 1.30లక్షల కిలోమీటర్ల వరకు క్యాన్సిలేషన్
- ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను

ప్రభాతవార్త- బాలసముద్రం: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరంగల్ రీజియన్‌కు ఒక 1.50 కోట్లు నష్టం వాటిల్లిందని..

## సాంఘీక సంక్షేమ గురుకుల అద్దె భవనాలను యాజమాన్యమే మెరుగు పరచాలి



16లో.. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: అద్దె భవనాలలో కొనసాగుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఆయా భవనాల యాజమాన్యమే మరమ్మత్తులు చేయించి సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల...

# మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబ్ మృతి





మొదటి పేజీ తరువాయి

ఎన్ కౌంటర్ లో మృతిచెందిన మావోయిస్టులపై అరవై లక్షల రికార్డు ఉన్నట్లు వెల్లడించారు. మృతుల వివరాలు మావోయిస్టు సౌత్ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు రణధీర్ అలియాస్ మాచర్ల ఏసోబ్ శాంతి పిఎల్ సభ్యురాలు మడకం సుశీల ముచికి గంగీ మాద్వీ కోస లలిత కవిత మట్రం హిద్మే కమలేష్ ఉన్నట్లు తెలిపారు. మావోయిస్టు నిర్మూలన క్రమంలో భాగంగా చత్తీస్‌గఢ్ లో నిరంతరం కూబింగ్ జరుగుతుందని మావోయిస్టులపై పోలీసు బలగాలు పట్టు సాధించాయని తెలిపారు. ఎన్ కౌంటర్ లో భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని నిరంతరం కూబింగ్ జరుగుతుందని అన్నారు.

**ముగిసిన ఉద్యమ కెరటం**

మావోయిస్టు సౌత్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబ్ దంతెవాడ బీజాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందడంతో మావోయిస్టుల్లో నిస్తేజం అలుముకుంది. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన జగన్ ప్రస్తుతం చత్తీస్‌గఢ్ కేడర్ లో సౌత్ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడిగా మిలటరీ ఇంచార్జి కొనసాగుతున్నారు. వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన జగన్ 1980 లో ఉద్యమంలోకి వెళ్లాడు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర కమిటీ స్థాయికి చేరుకున్నట్లు తెలిసింది నలభై నాలుగు సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం నేటితో ముగిసింది. జగన్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య లక్ష్మక్క గత ఏడాది అనారోగ్యంతో మృతిచెందింది. జగన్ మృతిచెందిన వార్త మీడియా కథనాల ద్వారా తెలియడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. చత్తీస్‌గఢ్ నుండి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామం తీసుకు రానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

























# భక్తిశ్రద్ధల నడుమ గణేష్ నవరాత్రిఉత్సవాలు జరుపుకోవాలి

## నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో ప్రజలు భక్తిశ్రద్ధల నడుమ గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని, అదేవిధంగా నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యులతో నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో మొత్తం 781చెరువులు ఉన్నాయని, దాదాపు జిల్లాలో 1200గణేష్ ప్రతిమల నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని, తొమ్మిదిరోజుల పాటు షిఫ్టుల వారీగా పని సమయాలను కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు తెరువరాదని, అమ్మకాలు చేపట్టరాదని, నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు. డివిజనల్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆర్డీవోలకు తెలిపారు. నిమజ్జనంలో పాల్గొనే గజ ఈతగాళ్లకు ఒకేరకమైన టీషర్టులను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కుంటలు, రిజర్వాయర్‌ల వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్యశాఖ అధికారులు నిమజ్జనం రోజు హెల్త్‌క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్ విద్యుత్‌శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. అలాగే 9,10,11వ రోజులలో నిమజ్జనాలు ఎక్కుగా జరుగుతుండడంతో పోలీస్‌పోర్టల్‌లో ఆయా రోజుల సమయాల వివరాలను నమోదు చేయాలని, తద్వారా ప్రణాళికాబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవచ్చునన్నారు. మహిళలు, చిన్నారులు జాగ్రత్త చర్యలు పాటించాలని, ప్రతీ గణేష్ మండపం వద్ద కమిటీ వారు చెత్తడబ్బలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఈ రెండు పండుగలను మంచిగా కలిసి మెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవ రోజుల్లో ఎటువంటి అవాంతరాలు వాటిల్లకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాలని, వాలంటీర్లను నియమించుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతి లేదన్నారు. చిన్న స్పీకర్‌లను ఏర్పాటు చేసుకోవచ్చని, రాత్రి పదిగంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు స్పీకర్‌లను పెట్టకూడదన్నారు. ఎక్కువ ధ్వనితో లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులను విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను ప్రతిష్టించాలని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు. వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి పోలీసు, మున్సిపల్ అగ్నిమాపకశాఖ, నీటిపారుదలశాఖ, వైద్యశాఖ, విద్యుత్,తదితర శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతికమిటీ సభ్యుల సహకారాలతో శాంతియుత వాతావరణంలో గణేష్‌నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమం, మిలాద్ ఉన్‌నబీ పండుగలను సజావుగా జరుపుకునేలా చూడాలని తెలిపారు. సమావేశంలో ఏసీపీలు పార్థసారథి, నర్సయ్య, భీమ్‌శర్మ, విద్యుత్ ఏఈ వేణుమాధవ్, డీపీఓ స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముస్లిం శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నకిలీ సర్టిఫికెట్ల గుట్టురట్టు



మొదటి పేజీ తరువాయి

లాగి మొత్తం 8 మంది మీద కేసులు నమోదు చేశారు. పోలీసుల విచారణలో వస్తం సతీష్, చక్రపాణి జూలూరిని సంప్రదించగా గోవిందుల సతీష్‌ను పరిచయం చేస్తాడు. గోవిందుల సతీష్ తహశీల్దార్ ముద్రలు, స్టాంపులు తదితర వాటితో నకిలీ సర్టిఫికెట్ తీసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో మొత్తం 8 మంది మీద బుధవారం కేసులు నమోదు చేసినట్లు ఏసీపీ నందిరాం నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు

### సబ్ఇన్స్‌పెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతి వద్దగల ప్రధాన రహదారిపై యస్ఐ వెంకటేష్‌అద్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహించారు. వాహనదారుల ఆధార్‌కార్డులను, డ్రైవింగ్‌లైసెన్స్‌లను, వాహన రిజిస్ట్రేషన్, కార్డులను క్షుణ్ణంగాపరిశీలించారు. అనంతరం ఆయన వాహనదారులతో మాట్లాడుతూ ట్రాఫిక్ నియామాలు పాటించకుంటే చట్టరిత్యా కఠినచర్యలు తీసుకుంటామ ని అన్నారు. అలాగే మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాక్టర్, టాటా మ్యాజిక్ వాహనలలో సౌండ్ బాక్స్‌లు పెట్టావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో అటవీ నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

## డా. సుతారి సతీష్

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

మానవ తప్పిదాల వలన జరుగుతున్న నష్టాన్ని మనం నిత్యం అతివృష్టి, అనావృష్టిల రూపంలో, నిరంతరం వాతావరణంలో జరుగుతున్న మార్పులను అనుభవిస్తునే ఉన్నామని, డా. సుతారి సతీష్ తెలిపారు. అయినా, మన ప్రవర్తన లో మార్పు రావడం లేదు. గత మూడు, నాలుగు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వానలు జరుగుతున్న నష్టాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తునే ఉన్నామని, అయినా, మన ప్రవర్తన లో మార్పు రావడం లేదు. గత మూడు, నాలుగు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వానలు, జరుగుతున్న నష్టాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నామని, తగ్గట్టుగా మార్పులు చేసుకుంటూ వెళ్తున్నామని, కానీ శాశ్వత ప్రాతిపదికన ఆలోచించడం లేదు. గతనెల, ఆగస్టు 31 వ తేదీ సాయంత్రం ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్యంలో తాడ్వాయి నుండి మేడారం వెళ్లే దారిలో రహదారికి ఇరువైపులా సుమారు 200 హెక్టార్‌లలో విస్తరించియున్న సహజ సిద్ధ అటవీ ప్రాంతం పూర్తిగా ధ్వంసం అయ్యిందని అన్నారు. చాలా హృదయ విదారకమైన సంఘటన, అటువంటి సంఘటన మన ప్రాంతంలో ఎన్నడూ కనీ, వినీ వెరుగమని, కొన్ని చెట్లు పూర్తిగా వేళ్లతో కిందపడిపోగా, మరికొన్నింటిని చెట్ల కొమ్మలు పూర్తిగా పాక్షికంగా విరిగి మోదులు మాత్రమే మిగిలాయంటే జరిగిన నష్టం మనం ఊహించడానికి కూడా సాధ్యం కాదని అన్నారు. ఇక్కడ మనం ఒక్క చెట్ల గురించి మాత్రమే మాట్లాడుకోవడం చాలా తప్పు, ఎందుకంటే, అట్టి వనాలను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న పక్షులు, సరీసృపాలు, క్రిములు, కీటకాలు, వాటి తరాలు, ఇతరత్రా జీవుల గురించి, వాటి వాటి మధ్య చెదిరిపోయిన సంబంధాలను గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇట్టి అన్ని జీవరాశుల సమాహారమే అటవీ వ్యవస్థ, వీటన్నింటికి నివాసయోగ్యమైన, అనుకూల పరిస్థితులు సృష్టించాలంటే అసాధ్యం కానీ, ఎంతో కొంత అనుకూల అసాధ్యం కానీ ఎంతో కొంత అనుకూల పరిస్థితులు సృష్టించాలంటే చాలా శాస్త్రీయ దృక్పథం కావాలని, దీనికి వృక్ష, జంతుశాస్త్ర నిపుణులచే వెంటనే ప్రాథమిక క్షేత్ర అధ్యయనం అధ్యయనం చేయాలని, ఆ తరువాతనే సహజ సిద్ధ పరిస్థితులను మనం కొద్దిమేరకైనా పునర్పద్ధి చేయవచ్చునని తెలిపారు.

# పంచాయతీ కార్మికురాలు మృతి


నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో కందిక లచ్చమ్మ(62) అనారోగ్యంతో మృతి చెందిందని వారి కుటుంబాన్ని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సందర్శించి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దాదాపు 40 సంవత్సరాలు తన భర్త సాయిలు పంచాయతీలో అటెండర్‌గా ప్రజలకు సేవ చేసి పంచాయతీ ఉద్యోగిగా మరణించారు. అదే కుటుంబానికి చెందిన కందిక లచ్చమ్మ దాదాపు 10 సంవత్సరాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీపర్గా పని చేశారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల బ్రతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని అనేక సంవత్సరాలు తరతరాలుగా ప్రజలకు సేవ చేస్తూ పంచాయతీ ఉద్యోగులుగా తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య పనులలో పనులుచేస్తూ చనిపోతున్నారన్నారు. దహన ఖర్చులకు పదివేలు రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నది తప్ప



రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఇప్పటికీ కనీస వేతనాలు పీఫ్ఈఎస్ఐ గ్రాట్యుటీ అనేక ప్రభుత్వ సౌకర్యాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదర్ ఈదునూరి భిక్షపతి, సింగారపు యాకయ్య, సింగారపు కర్ణాకర్, బిర్ర లక్ష్మణ్, ఈదునూరి వెంకటేష్, కనకం కృష్ణ, బూరగాని ఆదిరెడ్డి, సింగారపు స్వామి, జన్ను సూరమ్మ, ఈదునూరి నాగమ్మ, స్వరూప, కందిక కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## వట్టెవాగులో పడి ఒకరు గల్లంతు

### -లభ్యమైన మృతదేహం

నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని గుండ్రపల్లి గ్రామ సమీపంలో మంగళవారం వట్టెవాగులో షేక్ హజ్మత్(35) అనే వ్యక్తి గల్లంతు కాగా బుదవారం ఆయన మృతదేహం రెండు కిలోమీటర్ల దూరంలో మడిపల్లి శివరాఉలో లభ్యమైంది. మృతునికి భార్య ఛాందినీ, కుమారుడు ఇఫ్రాన్, కూతురు చహనలు ఉన్నారు. ఇటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల అర్తనాదాలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గాలింపు చర్యల్లో తహాసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ చంద్రమోహన్, చెన్నారావుపేట, నెక్కొండ ఎస్ఐలు అరుణ్‌కుమార్, మహేందర్, కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## బొబ్బిరోనిపల్లి గ్రామంలో శానిటేషన్ పనుల పరిశీలన

దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో శానిటేషన్ పనులను ఎంపిడివో డాక్టర్ అరుందతి పరిశీలించారు. బుదవారం మర్రిపల్లి, మహ్మదాపురం, తిమ్మంపేట, గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను పూర్తి స్థాయిలో చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో మన ఇంటి చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీనజల్ వ్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. బొబ్బిరోనిపల్లి గ్రామం వద్ద కాజ్వేను పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎవరు బయటికి వెళ్లవద్దన్నారు. అత్యవసరాలు ఉంటే వెళ్లాలన్నారు. లక్ష్మీపురం ఆరుమోరీల కాజ్వేను పరిశీలించారు. కాల్వలు, వాగులు బాగ వచ్చినప్పుడు నీటిలో దిగవద్దన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ కాల్వలను, పగిలిన పైప్‌లైన్లను పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు శశిధర్, స్పందన, సతీష్, నూనె వేణుప్రసాద్, కొండాయిల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బోల్తాపడిన గ్యాస్ సిలెండర్ల లారీ

ఖానాపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బుదవారం ఉదయం గ్యాస్‌సిలెండర్ల లోడుతో వెళుతున్న లారీ కరెంటు స్థంబాన్నీ డీకొని బోల్తా పడింది. బుదవారం తెల్లవారు జామున వరంగల్ నుండి బయ్యారంకు సిలెండర్ల లోడ్‌తో వెళుతున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో రహదారి వెంబడి ఉన్న కరెంటు స్థంబాన్ని వేగంగా డీకొనడంతో లారీ పక్కనే ఉన్న ఇండ్లపైకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రఘుపతి అక్కడికి చేరుకొని రహదారిపై చెల్లాచెదరుగా పడి ఉన్న గ్యాస్ సిలెండర్లను యువకుల సహాయంతో పక్కకు పెట్టించారు. ఏదైన గ్యాస్ సిలెండర్ కనుక లీకైనట్లయితే ప్రమాదం ఊహించుకోనంత పెద్దదిగా ఉండేది. అజాగ్రత్తగా నడిపిన వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పొన్నం రాజు ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుదవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యగోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసి, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేషన, మండల మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, గ్రామ పార్టీ యూత్ అద్యక్షులు లక్క రాజు, ఎనగందుల జయేందర్‌రెడ్డి, కోల విజయ, జట్టబోయిన వీరభద్రయ్య, మెంతుల రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలో చోరికి యత్నం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దేశ్వరాలయంలో చోరికి యత్నం చేసిన సంఘటన బుదవారం వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని సిద్దేశ్వరాలయంలో రోజు వారి మాదిరిగా ఆలయ అర్చకులు ఉదయం పూజలు చేసి సాయంత్రం తాళం వేసి వెళ్లాడు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళంను పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి ఆలయంలోని హుండీని బయటకు తెచ్చారు. హుండీకి ఉన్న తాళంను పగలగొట్టే ప్రయత్నం చేశారు. తాళం రాకపోవడంతో ప్రక్కనే పడేసి వెళ్లారు. గతంలోనూ ఆలయంలో పలుమార్లు చోరీ జరిగింది. పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిఘాను పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రేగొండ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి కన్నుమూత

రేగొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడెల్లి నరసింహారెడ్డి బుధవారం ఉదయం మృతి చెందారు. 1973నుండి 1980సంవత్సరం వరకు రంగయ్యపల్లి, రేగొండ ఉమ్మడి గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా పని చేశారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆయన మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య కౌసమ్మ, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## డిగ్రీప్రధమ సంవత్సరం ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:

డిగ్రీ ప్రధమ సంవత్సరం ప్రవేశాలు పొందగోరు విద్యార్థులు దోస్త్ చివరి విడత అడ్మిషన్లు ఈనెల4 నుండి 9వతేది వరకు దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని వెబ్‌ఆప్షన్ పెట్టుకోవాలని గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. పూర్తి వివరాలకు 8885604892 సెల్ నంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి జి.రామిరెడ్డి అన్నారు. బుదవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి త్రాగునీరు, సీజనల్‌వ్యాదులు, ఇంటిపన్నులు, మొక్కల పెంపకం తదిర విషయాలపై చరిచ్చించారు. నెక్కొండ ఎంపిడివో జీ.దయాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చాక్‌పీస్‌పై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రం చిత్రీకరణ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త





మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో పనిచేస్తున్న కాచవరపు సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాక్పీస్‌పై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రము చిత్రీకరణ చేశారు. బుదవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని హ్యాపీ టీచర్స్ డే తెలియజేస్తూ తన మైక్రో ఆర్టీస్టుతో చిత్రీకరణ చేశారు. అద్భుతంగా చిత్రీకరణ చేయడం పట్ల ఉపాధ్యాయురాలిని సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోపాకుల బోటీకాలువకు పడినగండి

### నీట మునుగుతున్న పొలాలు

### -ఆందోళన చెందుతున్న రైతులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కోపాకుల చెరువుకు ఉన్న బీటీ కాలువకు బుదవారం గండి పడటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు కాలువ కింద ఉన్న వరి పంటల పొలాలు నీట మునుగుతున్నాయి. పలు చోట్ల ఇసుక మేటలు పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కాలువను పరిశీలించి గండిని పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# జేపీసీ వైస్ చైర్మన్‌గా లేతకరి రాజయ్య

కాళేశ్వరం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎన్పీడిసిపిఎల్ పవర్ సెక్టర్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టీజన్ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధి జేపీసీ వైస్ చైర్మన్‌గా కాళేశ్వరంలో సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న లేతకరి రాజయ్యను ఏకగ్రీవంగా ఆర్టీజన్ కార్మికులు ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి కార్మికులకు రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధితురాలికి పరామర్శ

మహాముత్తారం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన పిట్టల విజయ పాము కాటుకు గురైంది. బుధవారం జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో పిట్టల విజయ చికిత్స పొందుతుండగా మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకులు పిఎ ప్రవీణ్ పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారితో పాటు పోలంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రామినేని వెంకటరాజం తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహాముత్తారం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహాముత్తారం హెడ్ కానిస్టేబుల్ రాజయ్య, మోహన్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు బుధవారం మహాముత్తారం మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి పార్థివదేహానికి నివాళులర్పించిన పుట్ట మధు

మహదేవపూర్(కాళేశ్వరం), సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గుడాల కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులర్పించారు. కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారితో పాటు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, ఆన్కారి ప్రకాష్, పెంద్యాల మనోహర్, అలీంఖాన్, కూరతోట రాకేష్, కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రాణాంతక కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

-కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజ్‌కుమార్ యాదవ్

కాటారం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)

ప్రాణాతకరమైన కోనో కార్పస్ చెట్లను రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలోని గల చెట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. రేగులగూడెం స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..కోనో కార్పస్ చెట్ల ద్వారా వీచే గాలి వలన చర్మ, శ్వాసకోశ వ్యాధులు సంభవించినట్లు శాస్త్రవేత్తలు, వైద్యులు సూచించారని తెలిపారు. పది రకాల చెట్లు తాగే నీటిని ఒక కోనో కార్పస్ చెట్టు తాగుతుందని అన్నారు. ఇటీవల కొందరు శాస్త్రవేత్తలు కొనో కార్పస్ చెట్లు ప్రాణాంతకమని తక్షణమే తొలగించాలని ఆదేశించిన కొందరు అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఈవిషయంపై అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో మంత్రి విజయరాజు, మంత్రి నరేష్, బండలం చంద్రశేఖర్, మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఔదార్యం

-మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

చిట్యాల, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సిసి)కి చెందిన మృతుడు బండి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కానిస్టేబుల్, సివ మల్లేష్ గన్‌మెన్ అశోక్ బుధవారం పరామర్శించారు. కడు నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కానిస్టేబుల్ అశోక్ ముందుకు వచ్చారు. 50కిలోల బియ్యం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కానిస్టేబుల్ అశోక్ ఔదార్యాన్ని మండల ప్రజలు పొగిడారు. తన దాతృత్వాన్ని నిరుపేద శ్రీనివాస్ కుటుంబానికి బియ్యం పంపిణీ చేసి, చాటుకోవడం పట్ల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు వాట్సప్ గ్రూపుల ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# అంకుమల్లుకు సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కాటారం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



కాటారం మండలం గంగారం గ్రామం ఎస్సీకాలనీకి చెందిన మంతెన అంకుమల్లుకు సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.30వేలు మంజూరు అయ్యింది. కాగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినట్లు గద్దల రమేష్ తెలిపారు. ఈసందర్భంగా అంకుమల్లు కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు మండల కోశాధికారి నీలాల సమ్మయ్య, ఎస్సీ సెల అధ్యక్షులు నీలాల రాజు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎస్సై అశోక్ ఆర్థిక సహాయం

చిట్యాల, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి)కి చెందిన కట్ల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడు కట్ల కుమార్ తోటి స్నేహితుడు 2000బ్యాచ్‌కి చెందిన వరంగల్ జిల్లా దామరా ఎస్సై కొంకా అశోక్ 50కిలోల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని తన తోటి స్నేహితుల ద్వారా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పోతుగంటి శ్రీధర్, జెట్టి కుమార్, ఉప్పుల కిరణ్, రాజేందర్, చిలుముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# గొర్లవీడు శ్రీ దాశరథి రామాలయ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామ దాశరథి రామాలయం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దలు పుర ప్రముఖులు గ్రామంలోని అన్ని యువజన సంఘాలు గ్రామ ప్రజల సమక్షంలో అందరి పూర్తి మద్దతుతో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నలిమెల సదయ్య నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా రవికుమార్, రవి, ఒదేలు, శ్రీను జీతన్, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, భాస్కర్ నాయక్, మహేందర్, బాలరాజు, సలహాదారులుగా రాంనేని రవీందర్, మందల విద్యాసాగర్ రెడ్డి, శిల్ప లక్ష్మీనారాయణ, శివనాత్రి శ్రీనివాస్, మహిళ కార్యవర్గ సభ్యులుగా దొడ్ల స్వప్న, అజ్మీర ప్రశాంతి, మరో ఎనిమిది మందిని ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన గుంటూరుపల్లి వాసి

చిట్యాల, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)



మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంక అనురాధ అనే తెలుగు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఈమేరకు గురువారం దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగే అవార్డు అందుకోనుంది. తెలుగు సబ్జెక్టులో అపారమైన అనుభవం, సామిత్యం, చందస్సు, అలంకార నుడికారాలతో విద్యార్థులకు ఉత్తమ బోధన సేవలు అందించి, రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు ఉపాధ్యాయురాలుగా అనురాధ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు హైస్కూల్‌లో పనిచేస్తుంది. తన సేవలను గుర్తించి, రాష్ట్ర స్థాయి అవార్డును ఎంపిక చేసిన జిల్లా, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో గ్రామంలో మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు.

# మృత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

రేగొండ, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త)

అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన ఏడెల్లి నరసింహారెడ్డి మృతిచెందగా ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బిజేపి నాయకులు గన్‌రెడ్డి లింగారెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, ముషికే నరేందర్, తూర్పాటి మల్లేష్, పెంద్యాల రాజు, కురాకుల మల్లయ్య, నేరేళ్ల శంకర్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాలేజీల పర్మిషన్లను రద్దు చేయాలి

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీ పర్మిషన్ను రద్దు చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేందర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వీరు డీఐఈవో కార్యాలయంలో ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదానంలోని పర్మిషన్ వర్ధన్నపేటలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల పేరుతో ఉంటే అట్టి కళాశాలను వరంగల్ నడి ఒడ్డున ఓ అద్దె భవనం ఏర్పాటు చేసుకొని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో జేఈఈ




మేయిన్స్, ఐఐటీ పేరుతో బ్రాంచ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు గత మూడు నెలల నుండి క్లాసులు నిర్వహిస్తున్నారని సంబంధిత వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డీఐఈవో) మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆర్జేడీలకు వినతిపత్రం అందజేసినప్పటికి సంబంధిత ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం ఇది కాదా కార్పొరేట్ కళాశాలకు తొత్తుల వ్యవహరిస్తున్న అధికారుల తీరు, ఇప్పటికైనా సంబంధిత బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ కమీషనర్ తక్షణమే స్పందించి ప్రభుత్వం నియమాలను పాటించని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో చర్యలు తీసుకొని, కార్పొరేట్ కళాశాలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాల్సిగా కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, శ్రీకాంత్, ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.




# ఛత్తీస్ఘడ్లో మరో మావోయిస్టు అగ్రనేత మృతి

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



నేలకొరిగిన మరో మావోయిస్టు అగ్రనేత, మావోయిస్టు పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ దాదా రణదేవ్దాదా. కేంద్ర కమిటీ సభ్యుడు, కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర చత్తీస్గడ్ బార్డర్ ఇంచార్జ్ మృతిచెందినట్లు దంతెవాడ పోలీసులు ధృవీకరించారు. కాగా మరణించిన అగ్రనేత స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం, టేకులగూడెం గ్రామానికి చెందినట్లు దంతెవాడ ఎస్పీ ప్రకటించాడు.

# కేయు భూములను కాపాడాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



కాకతీయ యూనివర్సిటీ భూములను రక్షించి కేయూ చుట్టు ప్రహారీగోడ నిర్మించి యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనిర్సిటీ క్యాంటీన్ దగ్గర బుధవారం రోజున ఏబీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ ఎన్నో సార్లు యూనివర్సిటీ అధికారులకు యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన చర్యలు తీసుకొని యూనివర్సిటీ భూములను రక్షించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వినతిపత్రాలు ధర్నాలు చేసిన యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ఇంచార్జి వీసీ సందర్శించి యూనివర్సిటీ భూములను కాపాడాలని యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్లు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీరాజ్, ఏబీఎస్ఎఫ్ కేయూ ఉపాధ్యక్షులు హర్షం చరణ్, అశోక్, రాజు, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం

## ఆవేదన వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

శాయంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



పట్టింపులేని ప్రత్యేక అధికారుల పాలనలో మండలంలోని గ్రామాల అభివృద్ధి మరుగున పడిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు సీసీ రోడ్ల ప్రక్కన నీరు చేరి మురికి కాలువల్లో చెత్తాచెదారంతో పేరుకుపోయి దుర్వాసన వస్తుందని అంటున్నారు. ప్రత్యేక పాలన నిర్లక్ష్యపు నీడలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, మురికి కాలవల మరమ్మత్తు పనులు చేయక, పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో వర్షపు నీరు గ్రామాల రోడ్లతో ఆగి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగాయని దీనివల్ల రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల ప్రత్యేక అధికారుల పనితీరును పరిశీలించి ప్రజలకు మురికి కాలువల మరమ్మత్తు మిషన్ భగీరథ మంచినీళ్ల తొట్లను శుభ్రపరుచుట, రోడ్లకు ఇరువైపుల ఉన్నపిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టాలని మండల ప్రజలుకోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరడం గమనార్హం.

# సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజలు లేరు

శాయంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



శాయంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం 15వ విడుతలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం ఎంపిడిఓ ఫణిచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఆర్డీవో నాగపద్మజ హాజరయ్యారు. మండలంలోని 24 గ్రామాల్లో ఎస్ఆర్పీలు, ఇంటింటికి తిరిగి ఉపాధి హామీ పనులపై తనిఖీలు చేశారు. వాటి వివరాలను ప్రజావేదికలో అధికారులకు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల అసమర్థత వనుల వల్లే సగం మొక్కలు నాశనం అయినట్లు గుర్తించారు. ఉపాధిహామి పనులు చేయని వారికి కూడా డబ్బులు వారి ఖాతాలో జమ చేసినట్లు గుర్తించారు. రికార్డులలో పనిచేయని వారికి కూడా హాజరు వేసినట్లు గుర్తించారు. ప్రతి గ్రామ పంచాయతీలో తాత్కాలికంగా కేవలం సోషల్ ఆడిట్ కోసం రిజిస్టర్లను తయారు చేసుకున్నట్లు గుర్తించామని సమావేశంలో వెల్లడించారు. అనంతరం డిఆర్డీవో నాగపద్మజ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి సమయపాలన పాటించాలని అన్నారు. ప్లాంటేషన్లో మిగిలిన మొక్కలను రెండు రోజుల్లో నాటాలని, ప్రతి పని వద్ద సూచిక బోర్డులను పెట్టాలని సూచించారు. ఏపీవో నిర్లక్ష్యంతో ఇలా జరిగాయని కావున ప్రతి గ్రామాన్ని సందర్శించి పనులను పూర్తి దశలో ఉండేటట్లు చూడాలని హెచ్చరించారు. ఈ ప్రజావేదిక కార్యక్రమానికి మండల, గ్రామ ప్రజలు, హాజరు కాకపోవడంతో అధికారులు, అధికారులే ప్రజావేదిక నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్పిఎం సాయి జ్ఞానేందర్, డీఆర్పీఎస్ నాగరాజు, రజిత, ప్లాంటేషన్ మేనేజర్స్ నాగరాజు, శ్రీనివాస్రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్రావు, సాగరిక, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పోషకపదార్థాలపై అవగాహన

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రోజున భీమదేవరపల్లి మాణిక్యపూర్ గ్రామాల్లో పోషక అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ స్వరూప వంగర పిహెచ్సి డాక్టర్ రెహమాన్ డాక్టర్ రుబీనా ముఖ్యఅతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు అవగాహనపై మాట్లాడుతూ యుక్త వయసు పిల్లలు చిన్న పిల్లలు గర్భిణి స్త్రీలు బాలింత మహిళలకు రక్తహీనత పరిశుభ్రత తీసుకునే పదార్థాల్లో పోషక విలువలపై పూర్తి అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి టీచర్స్ వంగర పిహెచ్సి వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామస్తులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బయ్యాగోని కుమారస్వామిగౌడ్ నియామకం

ప్రభాతవార్త- సుబేదారి:



తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా బయ్యాగోని కుమార స్వామిగౌడ్ని నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి సేవలను గురించి బయ్యగోని కుమారస్వామి గౌడ్ని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యగోని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ గౌడకుల అభివృద్ధికి, తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు సంక్షేమం కోసం, గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్గౌడ్, కోటగిరి శ్రీనివాస్గౌడ్, బూర శ్రీధర్గౌడ్, బుర్ర శ్యామ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు చిట్ఫండ్ సంస్థల యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ప్రజల సొమ్మును చిట్టీలు, డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేసుకొని వారికి ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్న ప్రైవేట్ చిట్ఫండ్ సంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ కుమార్పల్లిలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టీలు, డిపాజిట్లు చేసుకునే సమయంలో అనేక మాయ మాటలు చెప్పి గడువు ముగిశాక చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా వారి కార్యాలయం దగ్గరికి వెళితే ఎవరూ లేకుండా తాళాలు వేసి ఉండడంతో, చాలామంది బాధితులు వెనుతిరిగి పోతున్నారు. చిట్ఫండ్ యాజమాన్యాలు మాత్రం వాళ్ల బాదలు పట్టించుకోకుండా ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ప్రజల సొమ్మును తిరిగి ఇవ్వాలని గతంలో సంబంధిత అధికారులు, పోలీసులు ఆదేశాలు జారీ చేసిన వాటిని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలను మోసం చేసిన ప్రైవేటు చిట్ ఫండ్ యాజమాన్యాలపై చర్యలు తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని ప్రజల సొమ్మును తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు కోడెపాక ప్రశాంత్, జి.అఖిల్, సురేష్, రవితేజ, నవీన్, శ్రావణ్ పాల్గొన్నారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి

## జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువుల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న 3 రోజులు అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెం. 6309842395, 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించబడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు



ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంది ఉందని పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్య కారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవువాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తర లించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.




# జిల్లాకు ఎల్లో అలర్టు జారీ చేసిన వాతావరణ శాఖ

రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– డిఎస్పీ ములుగు నలువాల రవీందర్

**ములుగు క్రైమ్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**ములుగు జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ సూచన లతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు సబ్ డివిజన్ డిఎస్పీ రవీందర్ తెలియజేశారు. ఈక్రమంలో డిఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ములుగు సబ్



డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని, వాగులు దాటే ప్రయత్నం అసలు చేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాల ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరలు అడవులలోకి వెళ్లకూడదని తడిదనం వలన్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బందువుల ఇళ్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని డిఎస్పీ తెలియజేశారు.

# నాడు పులి...నేడు చిరుత పులి

భయాందోళనలో రైతులు, కూలీలు

అటవీప్రాంతంలోకి వెళ్లవద్దంటున్న

ములుగు అటవీశాఖ అధికారులు

**ములుగు,సెప్టెంబర్, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని దట్టమైన అడవుల్లో నాడు పులి సంచారం జరుగగా, నేడు చిరుతపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ములుగు మండలంలోని మదనపల్లి గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు ఆ





ప్రాంత రైతుల ద్వారా అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. పులి అడుగుల ఆనవాళ్లు సైతం ఉండటంతో అటవీశాఖ అధికారులు వచ్చి వాటి అడుగులను గుర్తించి చిరుతపులిగా గుర్తించారు. అయితే గత మూడు నెలల క్రితం వర్షాకాలం ప్రారంభంలో కాశిందేవిపేట, పత్తిపల్లి అటవీప్రాంతంలో పులి సంచారం జరిగినట్లు రైతుల ద్వారా తెలిసింది. అటవీశాఖ ఉన్నతాధికారులు అడవిలో తిరిగి పులి పంజా గుర్తులను గుర్తించి పులిగా నిర్ధారించారు. ఈ పులి కొత్త గూడ అడవుల నుండి పాకాల అడవుల్లోకి వెళ్లినట్లు అప్పట్లో అధికారులు తెలిపారు. మళ్ళీ ఇప్పుడు తిరిగి సోమవారం చిరుతపులి మదనపల్లి అటవీప్రాంతంలో తిరిగినట్లు గుర్తించారు. నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం అటవీ ప్రాంతంలోకి వెళ్లే ప్రజలను రైతులను, పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలను వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద సోమవారం సాయంత్రం టూ వీలర్ పై వస్తున్న వ్యక్తికి చిరుత పులి రోడ్డు దాటుతూ అడవిలోకి వెళ్లినట్లు తెలిపారు. ఏదీ ఏమైనా చిరుతపులి బారి నుండి ప్రజలకు ఎలాంటి ఆపాద రాకుండా ఉండేందుకు ములుగు రేంజ్ అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# మంత్రి హరీష్ రావుపై దాడి హేయమైన చర్య

**ములుగు,సెప్టెంబర్04, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావుపై కాంగ్రేస్ గుండాలు దాడులు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు, జంపన్న చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. అతిభారీ వర్షాల కారణంగా కురిసిన వరదలతో ఖమ్మం జిల్లా అతలాకుతలం కావడంతో విషయం



తెలుసుకున్న హరీష్ రావు వరద బాధితులను పరమార్శించి సహాయక చర్యలు చేపడుతామని వస్తే స్థానిక కాంగ్రేస్ నాయకులు ఆయన కారుపై రాళ్లతో దాడి చేసి అడ్డుకున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రకృతి విపత్తులు ఏర్పడ్డప్పుడు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహాయక చర్యలు చేపడతారని, అలాంటి వారిని మనం ప్రోత్సహించాలి కానీ దాడులు చేసి అవమాన పరిస్తే వారికే మంచిది కాదని ఆయన సూచించారు. ఇప్పటికైనా కాంగ్రేస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని జంపన్న నాయక్ కోరారు.

# అడిషనల్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు

స్వీకరించిన జిల్లా పరిషత్ సీఈఓ ఎం. సంపత్ రావు

ములుగు జిల్లా పంచాయతీ అధికారిగా దేవరాజ్

సంపత్ రావును, దేవరాజ్‌లను సన్మానించిన టీఎన్జీవోస్

**ములుగు,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :** ములుగు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) జిల్లా పరిషత్ సీఈఓ ఎం. సంపత్ రావు బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిగా దేవరాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించగా టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఉద్యోగులు బుధవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మెమోంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిగా విధుల్లో చేరిన దేవరాజ్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపి శాలువా కప్పి మెమోంటో అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధిలో ఉద్యోగస్తులందరూ భాగస్వాములు కావాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, వైస్ ప్రసిడెంట్ ఏ. కుమారస్వామి, గడ్డం రమాదేవి, ఏటూరునాగారం యూనిట్ అధ్యక్షులు ఎం. అనిల్ కుమార్, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి ప్రదీప్, జాయింట్ సెక్రటరీ ఏ. రాంగోపాల్, స్పోర్ట్స్ సెక్రటరీ ఎం.రమేష్, జాయింట్ సెక్రటరీ మరియు కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, శ్రీవాణి, బి.శ్రావ్య, నిరంజన్ రెడ్డి, నరసయ్య, పరం సింగ్, కోటేశ్వర్ లు పాల్గొన్నారు.



# అవార్డులే ఆమెకు ఆభరణాలు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా

ఎంపికైన గంపోనిపల్లె షర్మిల టీచర్

**ములుగు,సెప్టెంబర్04,ప్రభాతవార్త :** ములుగు, వెంకటాపూర్ మండలాల్లో ఎస్జీటీగా ఎంతో సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించిన గంపోని పల్లె ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా నిబద్ధతతో విధులు నిర్వర్తించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా షర్మిలాకు పదోన్నతి పొంది స్కూల్ అసిస్టెంట్ గణితం పదోన్నతి పొంది వెంకటాపురం మండలం అలుబాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె తన సర్వీసులో విద్యారంగానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం రోజున రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును అందుకోనుంది. ఈ మేరకు ఆమెకు పలువురు పీఆర్టీయు టిఎస్ నాయ కులు, ములుగు, వెంకటాపురం, వెంకటా పూర్ మండలాల ఉపాధ్యా యులు అభినందించారు. కాగా ఈ సంద ర్భంగా షర్మిలా టీచర్ మాటా డుతూ తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి ఉత్తమ టీచర్ అవార్డుకు ఎంపికయ్యేందుకు సహకరించిన పీఆర్టీయుటీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం నరేందర్‌కు, రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పాలంపేట గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు

**వరంగల్ డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట**

**రూ. 2 లక్షలు రుణమాఫీ ఏకకాలం లో మాఫీ**

**ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి**

**వెంకటాపూర్ కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్**

**ములుగు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** 17 జూలై 2024 న సాయంత్రం 4 గంటలకు వెకంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రైతువేదిక దగ్గర రైతు రుణమాఫీ లబ్దిదారులందరూ మరియు కాంగ్రేస్ కుటుంబ సభ్యులు వరంగల్ డిక్లరేషన్ రాహుల్ గాంధీ మాట రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో మంజూరు చేస్తామని ఇచ్చిన సందర్భంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా నేడు రైతులకు రైతు రుణమాఫీ చేసినందుకు బుధవారం రైతులకు రుణమాఫీ చేసినందున రైతు వేదికలో రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ (సీతక్క) ల ఫోటోలకు పాలాభిషేకం చేసి రైతులందరూ స్వీట్లు పంపిణీ చేసుకొని ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుక కార్యక్రమంలో ములుగు జిల్లా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతుపట్టనిది....అడవుల ఘోష....!





**ఈ దుర్ఘటన కేంద్రం దృష్టికి నివేధిక పంపిస్తాం**

**మేడారం అడవులలో కలియదిరిగిన ఫారెస్టు పై అధికారులు**

**తుఫానుతో మిలితమైన సుడిగాలి బీభత్సం**

**కూలిన చెట్లను అంచనా వేసి జాతీయ కమిషన్‌కు నివేధిక**

**పీసీ సిఎఫ్‌వో అరెం దోబ్రియల్ వెల్లడి**

**మేడారం,సెప్టెంబర్4,ప్రభాతవార్త:**అడవుల ఘోష అంతు పట్టకుండా పోతుంది. మేడారం సమీప అడవుల్లో ఈ దుర్ఘటన మాకే అంతు పట్టకుండా ఉంది. రోజుకు ఎటు చూసినా అడవిలో 4. కి.మీటర్ల దూరానికి పైగానే చెట్లు పై భాగం విరిగి పడటం, మొండెలు ఉండటంపై ఆశ్చర్యం వేస్తుంది. నాలుగు రోజుల పాటు జిల్లావ్యాప్తంగా కుండ పోత వర్షం కురుస్తుంది. దీనికి సుడిగాలి తోడైంది. చెట్ల పై పడటంతో తట్టుకున్నవి కూలలేదు. తట్టుకోనివి సగానికి పైగా కింద పడ్డాయని తెలిపారు. చెట్లు కూలిని ప్రాంతంలోనే పీసీ సిఎఫ్‌వో అరెం దోబ్రియల్ విలేకరులతో మాటా ్లడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ములుగు జిల్లాలో తాడ్వాయి మండలం, మేడారం సమీపంలో అడవులు దారుణంగా కులడం అశ్చర్యం వేస్తుందన్నారు. అడవులపై అంతుపట్టని దుర్ఘటన జరగడం ఇదే మొదటి సారి అన్నారు. హిమాచల్ ప్రదేశ్, డెహ్రాడోన్ వంటి రాష్ట్రాలో సుడిగాలి తుఫాను దుర్ఘటనలు జరగుతుంటాయి. ఈ దుర్ఘటన కేంద్రం దృష్టికి నివేధిక పంపుతాం. మేడారం సమీప అడవులను రాష్ట్ర , జిల్లా, మండల స్థాయి అధికారులు, బీట్ అధికారులు, బేష్ క్యాంపు సిబ్బంది తమ వెంట ఉండి సేవలందించారు. వారి సేవలను ఎన్నటికి మరువలేమని అభినందించారు. కూలిన చెట్లను పరిశీలించి జాతీయ కమిషన్‌కు నివేధిక సమర్పిస్తామన్నారు.

**రెండు రోజుల హరిఘోష పడిన అటవీశాఖ:**

తుఫాను బీభత్సం సుడిగాలితో అడవులు కూలడంతో వి షయం తెలుసుకున్న అధికారులు రెండు రోజుల పాటు అడవిలో పర్యటించి హరిఘోష పడ్డారు. అడవీశాఖ ఉన్నతాధికారులు సిపిఎఫ్‌వో ప్రభాకర్, కింది స్థాయి అధికారులు డిఎఫ్ఓ, ఎఫ్‌డివో, రేంజర్లు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టారు .విరిగిన చెట్ల కొమ్మలకు కాళ్లకు గుచ్చుకొని బాగా గాయాలు కావడం దురదృష్టకరం. అందుకు ముందు రోజు జిల్లా అధికారులైన డిఎఫ్‌వో, ఎఫ్‌డివో, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు రోజంతా వర్షం కురుస్తుండగా, మొట్లలో తిరగడం చూస్తే మోకాళ్లకు, పాదాలకు గుచ్చుకొని గాయాలు అవడం నరకాన్ని తలపించే విధంగా ఉంది. విధుల నిర్వహణలో భాగంగా అడవులకు జరిగిన భారీ నష్టాన్ని అంతర్మధనం చెందుతున్నారు. బయటకు చెప్పుకోలేక పోతున్నారు.

**అంతుపట్టని కథ... దుర్ఘటన వ్యధ :**

అడవులు కూలడం ఎవరికి అంతు పట్టకుండా మిగిలింది. కానీ ఈ దుర్ఘటన ఆవేధన బరితమై ఒక వ్యధగా మారింది. అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర, జిల్లా అధికారులకు మండల స్థాయి సెక్షన్, బీట్ అధి కారులు, బేష్ క్యాంపు సిబ్బంది కష్టాన్ని ఓర్చుకొని గాయాలు తగిలినప్పటికీ ఓపికతో అ డవిలో తిరగడం అభినందనీయంగా ఉంది. ఈ కార్యక్రమంలో 150 అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు...అవస్థల్లో ప్రజలు

**వరదలకు తాడ్వాయిలో కొట్టుకుపోయిన రోడ్లు,**

**కుండు పోత వర్షాలకు రోడ్లపై బీభత్సం**

**ఇబ్బందులు పడుతున్న దుకాణదారులు**

**కందకాలుగా కొట్టుకుపోయిన రోడ్లుపై అధికారుల నిర్లక్ష్యం**

**మేడారం, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** కుండ పోత వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయి హస్తవ్యస్తంగా మారాయి. దుకణాలకు వెళ్లాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నడులబంటి కందకాలు ఏర్పడ్డాయి. బస్టాండ్ నుండి బొడ్రాయి వరకు రోడ్డుకు ఎడమవైపున బాగా కందకాలు ఏర్పడ్డాయి. కండపోత వర్షాలకు పైనపడిన వరదంతా రోడ్డు పడింది. కోతకు గురైన రోడ్లు కొట్టుకుపోయాయి. ప్రయాణికులు దుకాణాలకు వెళ్లాలంటే కందకాలు దాటలేక పోతున్నారు. ఇదిలా ఉండగా, బస్టాండ్ నుండి మజీద్ వరకు రోడ్డుకు ఎడమపైపున ఏర్పడ్డ కందకాలతో పలు షాపుల యజమానులు ఇబ్బదులు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా రోడ్లు పడయ్యాయి. మండల కేంద్రంలోని పాడైన రోడ్లు అధికారుల దృష్టికి వచ్చాయి. హైవే అధికారులు చూసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసివెళ్లారు. అ కందకాల్లో మట్టిపోసి మరమ్మతులు చేయాలంటే శాఖలో ఏ మాత్రం ని ధులు లేవని అందువల్లే పనులు చేపట్టలేక పోతున్నామని, ఎవరి కంట పడకుండా హైవే అధికారులు వెళ్లిపోయారు. ఇప్పటికీ వర్షాలు కు రుస్తున్నప్పటికీ కొట్టుకుపోయిన రోడ్లు పూడ్చకుండా అలాగే వదిలేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కందకాలు ఏర్పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని దుకాణాల యజమానులు, ప్రజలు కోరుతున్నారు. వర్షాలు కురిస్తే ఎప్పుడూ కూడా రోడ్లు ఇంత దారుణంగా రోడ్లు కొట్టుకుపోలేదని దుకాణ దారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.



ఏటూరునాగారం వార్త



# రైతుల పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయాదికారి

**నూగూరు వెంకటాపురం/వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త :**



మండలంలోని రైతుల పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ పరిశీలించారు. బుధవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పంటల సాగు వివరాలపై, పంటల ప్రస్తుత పరిస్థితులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాల దృష్ట్యా పంటలపై తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను సూచనలు, సలమాలు రైతులకు అందజేవారు. అదిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి వివరాల జాబితా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు జీ.శ్యాము, జీ.ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# అరోగ్యకరమైన మండలంగా తీర్చిదిద్దుతాం

**.... ఐసిడియస్ సిడిపిఓ ప్రేమలత**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** కన్నాయిగూడెం మండలంలో బుధవారం లక్ష్మీపూర్,ముప్పనపల్లి అంగన్‌వాడికేంద్రాలలో పోషణమాసం పొగ్రాం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రేమలత పోషణమాసం కార్య క్రమంలో భాగంగా మాట్లాడుతూ అంగన్‌వాడికేంద్రాలలోనిగర్భిని మహిళలకు బాలింతలకు 1000రోజుల ప్రాముఖ్యాతను వివరించారు.ప్రతి మహిళ గర్భందాల్చిన రోజునుండి బిడ్డపుట్టిన రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజుల వరకు పోషక ఆహారం తీసుకోవడం వలన మహిళలు రక్తహీనతను అధిగమించ వచ్చని వివరించారు.కస్తూర్బా గాంధి బాలికల విధ్యాలయం విధ్యార్థులకు ప్రతి రోజు రాగి జావా త్రాగాలని అన్నారు. సంపూర్ణ అభియాన్‌లోని ఆరు ఇండికేటర్స్ ద్వార వందశాతం గర్భిణులకు పోషకహరం అందిస్తామని అన్నారు.మండలంలో అన్నిగ్రామల్లో పోషకహర అవగాహణ కార్యక్రమాలు చేపట్టుతామని తెలిపారు.అరోగ్యకరమైన మండలం గా తీర్చిద్దిటానికి అరోగ్య,పంచాయతి,ఐసిడియస్,నీతిఅయోగ్ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్ పుష్పావతి,నీతిఅయోగ్ కోఅర్డినేటర్ రవిస్, అంగాన్వాడిటిచర్స్, రజిత, ఖమ్మరునిషా సూరమ్మ, తిరుమల, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోడ కూలీ వృద్ధురాలి మృతి

**సంతాపం తెలిపిన మాజీ సర్పంచ్**

**ఆగమ్మ కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షలు**

**ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : మాజీ సర్పంచ్ సాంబయ్య**





**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని భూపాల్ నగర్ (పందికుంట) గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వార్షాలకు బుధవారం రాత్రి ఇంటి గోడ కూలీ సున్నం ఆగమ్మ (60) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఆమె మృతి చెందినట్లు రాత్రి 3 గంటల సమయంలో కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పసుల సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. కాగా ఆగమ్మ మృతితో పందికుంట గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

## ప్రభుత్వం అండగా ఉంటుంది.. అధైర్యపడొద్దు

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మరిపెడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త**

గత ఐదురోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో అతలాకుతలమైన ప్రజలు అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ప్రజలకు మనోధైర్యం కల్పించారు. బుధవారం మండలంలోని ఆకేరువాగు వరద ముంపుకు గురైన ఉల్లెపల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముంపు ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉండి ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు, తహశీల్దారు సైదులు, ఎంపిడివో విజయ, ఎంపిఓ సోమ్లనాయక్, ఎపిఎం రాములు తదితరులు ఉన్నారు.



## శాంతియుత వాతావరణంలో వినాయక వేడుకలను నిర్వహించుకోవాలి..



### కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

**కాళేశ్వరం, ప్రభాతవార్త**

శాంతియుత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో మహదేవపూర్ సిఐ రామచందర్ రావు, మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్‌లతో నిర్వహించిన గణేష్ విగ్రహ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..శాంతియుతంగా, భద్రత వాతావరణంలో వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, అందరూ విధిగా సంబంధిత వెబ్‌సైట్లో పొందుపరుచాలన్నారు. ఎప్పటికీ వినియాక విగ్రహ మండపం వద్ద ఇద్దరు పెద్దలు అందుబాటులో ఉండాలన్నారు. రాత్రిపూట విగ్రహ: దగ్గర ఖచ్చితంగా ఇద్దరు లేదా ముగ్గురు నిద్రించాలని, ఎటువంటి డిజేలకు అనుమతి లేదని, అలాగే మైకులు, బ్యాండ్‌లు పెట్టదల్చు కుంటే ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావున మండపానికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలను ఇటువంటి పనులలో ఉపయోగించవద్దని, రాత్రి సమయంలో పెద్ద పెద్ద సౌండ్‌లు పెట్టవద్దని, ఇతర విగ్రహ మండల నిర్వాహకులతో గొడవలు పెట్టుకోవద్దని, ఎటువంటి చిన్న సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

## ఎంఎల్ఎను కలసిన పద్మశాలి కులస్తులు

**భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావును మండలంలోని కొంపల్లి శ్రీభృగుమహర్షి పద్మశాలి సొసైటి అద్యక్షులు వంగ కుమారస్వామి ఆద్వర్యంలో పద్మశాలి కులస్తులు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగ కొంపల్లి గ్రామంలో పద్మశాలి కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం భూమి కేటాయించటంతో పాటు భవన నిర్మాణం కోసం నిధులను విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించి త్వరలోనే వచ్చి అధికారికంగా భూమిపూజ చేస్తామని తెలిపారని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొలిపాక ప్రసాద్, కోశాధికారి వెల్దండి శ్రీహరి, ఉపాధ్యక్షులు వంగ తిరుపతి, గౌరవ అద్యక్షులు వంగ ముత్తిలింగం, కార్యవర్గ సభ్యులు ఆమంచ సదానందం, వంగ నర్సయ్య, వెల్దండి సాంబయ్య, కొలిపాక శ్రీనివాస్, కుడికాల సత్యం, వంగ రవి తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ లాల్‌సింగ్ ఔదార్యం..

### బాధితుడికి 50కేజీల బియ్యం అందజేత

**చిట్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన గారే శంకర్ అనే బాధితుడు నడుము పనిచేయక మంచానికే పరిమితమై ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ లాల్‌సింగ్ గ్రామానికి వెళ్లి శంకర్‌ను పరామర్శించారు. అనంతరం 50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించి, తన ఔదర్యాన్ని చాటుకున్నారు. కానిస్టేబుల్ లాల్‌సింగ్ దాతృత్వాన్ని గ్రామస్థులు కొనియాడారు. ఆయన వెంట గ్రామస్థులు బండి భగవాన్, ఎర్రబెల్లి భద్రయ్య, మ్యాదరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**ములుగు క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :**

గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలకు కొంత నష్టం జరిగింది. పత్తి వంటి మెట్ట పంటలు సాగు చేస్తున్న రైతులు అధిక వర్షాలతో దిగులు చెందుతున్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పొలం బాట పట్టారు. వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి సురేష్ పర్యటించి ఈ మధ్య కురిసిన అధిక వర్షాలకు పంటల పరిస్థితుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంటల నమోదును పరిశీలించారు. అధిక వర్షాలవల్ల పంటకు నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, వెంకటాపురం మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణాధికారులు జి.శ్యామ్, జే.ప్రియాంక పాల్గొన్నారు.



## డిస్మిస్ కార్మికులకు నియామక ఉత్తర్వులు

**భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త**

డిస్మిస్ కార్మికుల ఉద్యోగ పునర్నియామక ఉత్తర్వులను బుధవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ అందజేశారు. సింగరేణి సంస్థలో డిస్మిస్ అయిన 05 కార్మికులకు తిరిగి ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేయాలని, సంస్థలో చేరుతున్న మీరంతా ఇక నుండి క్రమశిక్షణతో రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కావూరి మారుతి, డివైపిఎం క్రాంతికుమార్, డివైఎస్ఈ పొన్నం ప్రదీప్, ఎస్టేట్ ఆఫీసర్ సాగర్ పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ప్రాథమిక వైద్యాధికారి రవి



**మరిపెడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త**

మనం ఉండే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే సీజనల్ వ్యాధులు దరిచేరవని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంతండా, బాలినె ధర్మారం, ఉల్లెపల్లి, గిరిపురం, ఎల్లంపేట గ్రామాల్లో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకులాల్లో వైద్య శిభిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిభిరాల్లో మొత్తం 230మందిని పరీక్షించి మందులు అందజేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సీజన్‌లో పరిసరాలను పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు లాంటివి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సాయిశ్రీ, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, నర్సయ్య, ఏఎన్ఎంలు పద్మ, రాములమ్మ, తులసి, మోహినమ్మ, నాగమణి, శ్రీదేవి, ఝాన్సీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వర్షాలపై రైతులను అప్రమత్తం చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల

**మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త**

జిల్లాలో కురుస్తున్న వర్షాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయనిర్మల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భభంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గత నెల 30,31తేదీల్లో 420ఎం.ఎం వర్షాపాతం నమోదైందని వరి పంటలో నీరు నిల్వ లేకుండా వరద నీటిని తీసివేసి పొలాన్ని ఆరబెట్టుకోవాలని ఇసుక మేటలు ఉన్నట్లైతే తీసివేయడం మంచిదన్నారు. మొక్కజోన్న పంట ప్రస్తుతం మోకాలు ఎత్తు దశలో ఉందని నిల్వ ఉన్న నీటిని తీసివేసి 19:19:19:ఫార్ములా పిచికారి చేసుకోవాలన్నారు.

కత్తెర పురుగు ఉధృతి ఉన్నట్లైతే ఇమామెక్టిన్ బెంజోమెట్ 0.4గ్రా/లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలన్నారు. పత్తిపంట చాలా వరకు నీటిలో మునుగడం జరిగిందని వరద నీటిని తీసివేసి పొటాషియం నైట్రెట్ 19:19:19ని పిచికారి చేసుకోవాలన్నారు. మిర్చిపంట రైతులు వర్షపు నీటిని తీసివేసి వేరుకుళ్లు రాకుండా మొదట్లో కాపర్ ఆక్సిక్లోరైడ్+ప్లాంట మైసిన్ ఎకరాకు 3గ్రా/లీటర్ నీటిలో కలిపి పోసుకోవాలని అలాగే 19:19:19/ ముడత ఉంటే తగినట్లు మట్టి సల్ఫర్, మోనోక్రోటోపాస్ పిచికారి చేసుకోవాలన్నారు.

## తండావాసులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీసులకు తెలుపాలి

### రోడ్డు మరామత్తు పనులను పరిశీలించిన ఎస్పి

**మరిపెడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మరిపెడ మండలంలోని సీతరాంతండా వాసులు నిరాశ్రయులయ్యారని రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని తండావాసులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బంది ఉన్నా



పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద వరుదకు కొట్టుకపోయిన రోడ్డు మరామత్తు పనులను పరిశీలించారు. రాత్రి సమయంలో ఎవరు తండాలో ఉండొద్దని తెలిపారు. వారికి కావాల్సిన ఆహారం, నీరు అందించాలని అధికారులను ఆదేశించారు.

## తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

### నగర మేయర్ గుండు సుధారాణి : ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం



**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలోని ప్రధాన పైపులైన్లు కొన్నిచోట్ల పగలడం ద్వారా అయ్యే లీకేజీలతో తాగునీరు కలుషితం అవుతున్న సందర్భాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో శుద్ధ తాగునీరు సరఫరా, పైపులైన్ల లీకేజీలు అరికట్టడం, రహదారులపై గుంతలు, వీధి దీపాలు, వాహనాల మరమ్మతులపై మేయర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో నీటి సరఫరా పైపులైన్‌లో లీకేజలు ఏర్పడి తాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుందని, ముందుస్తుగా ఆ అంశాలపై దృష్టి సారించి లీకేజీలు అరికట్టి నివారించాలన్నారు. ప్రధాన రహదారులతో పాటు గల్లీల్లో ఉండే గుంతలు యుద్ద ప్రాతిపదికన పూడ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వాహనాలు మరమ్మతుల నిమిత్తం షెడ్డుకు వచ్చే క్రమంలో జాప్యం వహించకుండా వెంటనే మరమ్మతులు పూర్తి అయ్యేలా చూడాలని, ఇందు కోసం ప్రత్యేకంగా వాహనాల మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసి మరమ్మతుల్లో జాప్యాన్ని నివారించాలని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న వీధి దీపాలకు వెంటనే మరమ్మతులు చేపట్టి వెలిగేలా చూడాలని, వీధి దీపాలు లేని ప్రాంతాల్లో ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, ఈఈ మహేందర్, డిఇ శివానంద్, ఏఈలు సంతోష్ ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.




## అడ్తి వ్యాపారి ఆత్మహత్య



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త**

నగరంలోని కాశీబుగ్గ సొసైటీ కాలనీకి చెందిన వృత్తి లక్ష్మి ట్రేడర్స్ అడ్తి వ్యాపారం చేసుకుంటున్న ఎ.రాజేందర్ (50) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య కల్పన, ఇద్దరు కుమారులు సంతోష్, సాయితేజ ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా గత సంవత్సరం నుంచి అతని భార్య పిల్లలతో వేరుగా ఉంటున్నారు. అతను తండ్రి రాజలింగం, చెల్లె శోభారాణితో కలిసి ఉంటున్నాడు. కుటుంబం దూరంగా ఉండడం వల్ల మనస్థానికి గురై ఇంట్లో నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని చెల్లె శోభారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ మచ్చా శివకుమార్ తెలిపారు.

## రోడ్లపైనే ఇసుక ట్రాక్టర్లతో అక్రమ దందా

### ప్రజలకు ఇబ్బందులు కలుతున్నా డోంట్ కేర్
### అసలు పట్టించుకోని సంబంధిత అధికారులు
### కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రజల వినతి





**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

వరంగల్ నగరంలోని ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకున్నా స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు, ఆయా పరిధుల్లోని ఠాణాలు, సంబంధిత శాఖల అధికారుల దయంతో రోడ్ల పక్కన కొంతమంది గృహ నిర్మాణ, ముడి సరకుల దుకాణాల పేరుతో ఇసుక, మొరం దందా జోరుగా సాగిస్తున్నారు. దీనికి తోడు బయటి ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు సూర్యుడు రాకముందే నగరానికి చేరుకుంటాయి. వీటికి అయితే అసలు అనుమతులే ఉండవు, కనీసం ట్రాక్టర్లకు నెంబర్లతో పాటు సరైన పత్రాలు కూడా ఉండవు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. అయినా సంబంధిత అధికారుల కాని, స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కాని కనీసం అటు కన్నెత్తి చూడరు. ఎందుకంటే విధిగా అది మాములే. పోచమ్మ మైదానం జంక్షన్ నుంచి దేశాయిపేట్ రహదారి గుండా లేబర్ కాలనీ, 100 ఫీట్ల రోడ్డు, కరీమా బాద్, కీర్తిబార్ దగ్గర, శంభుని పేట, మహంకాళమ్మ గుడి రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు నిలిపి యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు.



ఈ ఇసుక అక్రమ దందా రోడ్డుకు ఇరువైపులా ట్రాక్టర్లు ఉదయం 5 గంటల నుంచి 12 గంట వరకు వారి ఇష్టానుసారంగా రోడ్డు మీద ట్రాఫిక్‌క అంతరాయం కలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా పోచమ్మ మైదాన్ నుంచి దేశాయ్‌పేట్ రోడ్డు ప్రాంత పరిధిలోని వ్యాపారస్తులు, వాహనదారులకు ఉదయాన్నే తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు, కాలేజీలకు తీసుకుని వెళ్లే క్రమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దారి పొడవునా ఇసుక ట్రాక్టర్లు , ఇటుక బండ్లతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు అంటున్నారు. ఆయా పరిధిలో ఉన్న అధికారులకు గతంలో ఫిర్యాదులు అందినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇసుక ట్రాక్టర్లతో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ నగరంలోకి ఇసుక మాఫియాను నియంత్రించలేకపోతున్న అధికారుల పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ అక్రమ ఇసుక మాఫియాను నియంత్రించి నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజా సంఘాలతో పాటు ప్రజలు కోరుకుంటున్నారు.

## మాజీ కార్పొరేటర్ దశదిశన కర్మ కార్యక్రమం

### పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు





**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త:**

ఇటీవల అకాల మరణం చెందిన మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ దశదిన కర్మ బుధవారం కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రముఖులు పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, అభిమానులు తదితరులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

## పంట నష్టపరిహారం పెంచి రైతులను ఆదుకోవాలి




**గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:**

గతనాలుగు రోజులుగా కురుస్తున్న భారివర్షాలకు పంటపొలాల్లో వరదనీరు చేరి భారిమొత్తంలో పంటలు నీటమునిగి నష్టం వాటిల్లిందని పంటనష్టంను పెంచి రైతును ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్రనాయకులు గడ్డిపాటి రాజారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పార్టి ఆద్వర్యంలో నీటమునిగి నష్టపొయిన పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వర్షాలకు దెబ్బతిన పంటలకు ప్రభుత్వం అందజేసే నష్టపరిహారం రైతుకు సరిపోదని కేంద్రం నుండి జాతీయవిపత్తు నిధులను రాబటి నష్టపరిహారం పెంచి అందించాలని డిమాండ్ చేశారు. పంటనష్టాన్ని 25వేలకు పెంచాలని, భూమి కోతకు గురై ఇసుకమేటవేసిన పంటలకు ఎకరాకు 50వేలు అందించాలని, చనిపోయిన పశువులకు పరిహారం అందించాలనే ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నామని, దెబ్బతిన్న పంటనష్టంను వ్యవసాయ అధికారులతో వెంటనే సర్వేలు చేయించి నివేదిక ప్రభుత్వానికి అందేలా చర్యలే చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం మండల గౌరవ అద్యక్షులు కందునూరి శ్రీనివాస్, మండల అద్యక్షులు బొబ్బా ఉపేందర్‌రెడ్డి, రైతులు తెలగర్ల నవీన్, గడ్డం అశోక్, సింహాద్రి, భద్రి, భావ్‌సింగ్, భీముడు, తదితరులున్నారు.

## బిఆర్ అంబేద్కర్ డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు

**గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ బిఏ, బికాం, బిఎస్సి కోర్సులలో అడ్మిషన్లకు గడువు ఈనెల30వ తేది వరకు పెంచినట్లు గార్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు.

గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెంటర్ 211లో ప్రవేశం పొందగోరు విద్యార్థులు మీసేవా కేంద్రంలో ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకొని ధరఖాస్తు ఫారం, ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక జత జీరాక్సు సెట్‌ను తీసుకొని స్టడీసెంటర్‌లో సంప్రదించి వెరిఫికేషన్ చేసుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు 7382929811 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పెర్కొన్నారు.

## పాడి రైతులకు రహదారి సౌకర్యాలు కల్పించండి

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త :**

భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని బంజారా తండా పాడి రైతులు శాశ్వత రహదారి కల్పించమని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వేడుకుంటున్నారు.



ప్రతి వర్షాకాలంలో మట్టి రహదారి కావడం వల్ల రహదారులకు గండిపడి రహదారి లేకపోవడంతో పాల వ్యాను రాకపోవడంతో రైతులు రోజుకు 600 లీటర్ల ఆదాయాన్ని నష్టపోతున్నామని ప్రతి వర్షాకాలం ఇలానే జరుగుతుందని శాశ్వత రహదారి తోపాటు కల్వర్టులు ఏర్పాటు చేయాలని తండావాసులు స్థానిక మంత్రిని వేడుకుంటున్నారు.

# దివ్యాంగులు మీసేవ ద్వారా స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :* దివ్యాంగులు సదరం క్యాంపులో పాల్గొనేందుకు మీ సేవ ద్వారా స్లాట్‌బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత తెలిపారు. సదరన్ క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్‌బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్ 65 ఉన్నాయన్నారు. ఈనెల 17,19,24, 26తేదీలలో ఆర్థోపెడిక్ 40 ఉన్నాయని, అలాగే ఈనెల 20న దృష్టిలోపంకు సంబందించి రెన్యువల్స్ ఐదు ఉన్నాయని, అదేవిధంగా 27వ తేదీన వినికిడి లోపంతో ఉన్నవారికి 20 ఉన్నట్లు తెలిపారు. రెన్యువల్ చేసుకునే వికలాంగులకు 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు మీ సేవలో సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. వికలాంగులు కొత్తవారికి మీ సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియ అని, అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు. ఈనెల 10, 12, 17, 19, 24,26 తేదీలలో ఆర్థోపెటిక్ కొత్తవారు 420కి, అదేవిధంగా ఈనెల 20వ తేదీన దృష్టిలోపం ఉన్నవారు 35మంది, 27వ తేదీని వినికిడి లోపం ఉన్నవారు 40మంది, మొత్తం 495మంది దివ్యాంగులు కొత్తవారు, వెయిటింగ్‌లిస్ట్‌లో ఉన్నవారు మీ సేవ ద్వారా సదరం స్లాట్‌బుక్అయిన అనంతరం వారి మొబైల్‌కు మెసేజ్ వస్తుందని ఆయా తేదీలలో సదరం క్యాంపు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి జనగా మలో హాజరు కావాలని కోరారు. స్లాట్‌బుకింగ్ చేసుకున్నవారు మీ సేవ రశీదుతో పాటు ఆధార్‌కార్డు,ఫోటో, వైద్యుల రిపోర్ట్సు, ఎక్స్‌రేలు వంటివి వెంట తెచ్చుకోవా లన్నారు. అనర్హులైన వికలాంగులు ప్రస్తుత వాస్తవ వికలాంగత్వాన్ని వైద్యుల దృష్టికి తీసుకవచ్చి అప్పిలేట్ కొరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి జనగామలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వం పెట్టిన అక్రమకేసుపై పోరాడి గెలిచిన ఏబీవీపీ నాయకులు

*జనగామ టౌన్, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని ఏబీవీపీ నాయకులు గతంలో జనగామ జిల్లాకు మెడికల్ కళాశాల కావాలని జనగామకు గత సీఎం కేసీఆర్ వచ్చిన సందర్భంలో మెడికల్ కళాశాల కావాలని తమ ఆకాంక్షను బలంగా వినిపించిన విద్యార్థి నాయకులపై గత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టారు. కేసులో రెండు సంవత్సరాలుగా విద్యార్థి నాయకులు కోర్టుకు హాజరు కాగా,కేసును ఏబీవీపీ పూర్వ కార్యకర్త ప్రస్తుత అడ్వకేట్ సాదం సంపత్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో బుధవారం విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులో ఎలాంటి సాక్ష్యాధారాలు లేనికారణంగా కేసును కొట్టివేయడం జరుగుతుందని జడ్జి తీర్పునిచ్చారు. ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ తమపై అక్రమంగా పెట్టిన కేసును కొట్టివేసినందుకు చాలా ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలపై శాంతియుతంగా అనేక కార్యక్రమాలు ధైర్యంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లెంగులరాజు మాట్లాడుతూ ఈ తీర్పు గత ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదని, ఎన్నికుట్రలు చేసినా గత రెండు సంవత్సరాల నుంచి ఈకేసువల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, చివరకు న్యాయం గెలిచిందన్నారు. అక్రమ కేసు ఎదుర్కొన్న వారిలో విద్యార్థి నాయకులు చింతకింది సంతోష్, ఉల్లెంగుల రాజు, తోట హృతిక్‌సాయి, తాండ్ర అభినయ్, పగిడిపల్లి కార్తిక్, గుంటుపల్లి కార్తిక్, పాల్వాయి కార్తిక్, కపిల ఆదిత్య, సాయిప్రశాంత్ ఉన్నారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తున్న కొమ్మూరి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :* కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నిలుస్తున్నాడని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో గంగాపురం గ్రామంలో యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కారదర్శి బందారం క్రాంతి సోదరుడు బందారం భాస్కర్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బాల్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి విషయం తెలియచేసి ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. తక్షణమే వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నర్సింహులు, నాయకులు జిల్లెల దయాకర్‌రెడ్డి, మసూద్, ఎడ్ల మధుసూదన్‌రెడ్డి, గంగం బుచ్చిరెడ్డినడ, జ్యోతిభాస్కర్, బందారం రాజు, సందెల రాము, ఎద్దు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలో ఈరవెన్ను పల్లె వైద్యశాల


*జనగామ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం శిథిల దశకు చేరింది. కూలేందుకు సిద్ధంగా ఉన్న ఈ భవనంలోనే పల్లె వైద్యశాల కూడా నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిత్యం బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. భవనం పూర్తిగా రంగుమారి వర్షాలకు నాని గోడలు పగుల్లు ఏర్పడ్డాయి. ఇటీవల పైపెచ్చులూడి కిందపడగా ప్రమాదం తప్పింది. గర్భిణీలు, చిన్నారులకు టీకాలు ఇచ్చేసమయంలో పై పెచ్చులు ఊడితే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందని సిబ్బంది వాపోతున్నారు. పాలకులు, అధికారులు చొరవ తీసుకొని శాశ్వత భవన నిర్మాణానికి కృషిచేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :*



మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెరగక పోవడంతో విద్యార్థులు అర్థాకలి, అరొకర సదుపాయాలతో కాలం వెళ్లదీస్తున్నారని పెంచిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు పొదల లవకుమార్ గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రఘునాథపల్లి మండలకేంద్రంలో కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను విద్యార్థి నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలపై పాలకులు సవతి తల్లి ప్రేమ చూపుతుందని మండిపడ్డారు. విద్యార్థులకు మెడికల్‌క్యాంపులు నిర్వహించడం లేదని, పూర్తిగా విద్యార్థుల సంక్షేమం మరిచి అధికారులు, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని హెచ్చరించారు. అదేవిధంగా స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి క్రీడా ప్రాంగణంలో గడ్డిమందు కొట్టించాలని డిమాండ్‌చేశారు. స్థానికంగా ఉన్న మూత్రశాలలు పునరుద్ధరించాలని డిమాండ్ చేయడం జరిగిందని, లేనిపక్షంలో మండలంలోని ఎంఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వంశీ తేజ, ఆర్య పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

*జనగామ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలంలోని అంకుషాపురం గ్రామపంచాయతీ పరిధి బంజెరుపల్లి గ్రామంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కోసం బుధవారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రాగలత మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు నిరంతరం జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఈ క్యాంపును ఉద్దేశించి గ్రామ కార్యదర్శి ఆమనగంటి మహేందర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ ఇంటి చుట్టు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, 90శాతం జబ్బులు కలుషిత నీటి ద్వారా వస్తాయని, ప్రతీ ఒక్కరూ పరిశుభ్రమైన కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు అన్నపూర్ణ,దేవేంద్ర, ఆశ వర్కర్లు ప్రేమలత, లలిత, సుధా, షహనాజ్, రేణుక, అంగన్‌వాడీ స్టాఫ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బొమ్మెర పోతన సమాధిని సందర్శించిన జిల్లా కలెక్టర్

*జనగామ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో బొమ్మెర గ్రామంలో పోతన సమాధిని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. అనంతరం అధికారులు, సంబంధిత కాంట్రాక్టులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11లోపు 47వ డాక్ అదాలత్‌కు ఫిర్యాదులు అందించాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :* ఈనెల 26వ తేదీ ఉదయం 11గంటలకు తపాల పోస్టల్ సర్వీసెస్ సంబంధిత విషయాలపై 47వ డాక్ అదాలత్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేపడుతున్నందున అట్టి డాక్ అదాలత్‌కు ఫిర్యాదు చేసే వారికి దరఖాస్తు గడువు ఈనెల 11వ తేదీలోగా హైదరాబాద్ రీజియన్ పోస్టుమాస్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. గూగుల్‌మీట్ సమావేశం చేపడుతున్నందున వీడియో కాన్ఫరెన్స్‌లో ఫిర్యాదు దారులు పాల్గొనేందుకు లింకు ఇవ్వడం జరుగుతున్నందున ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదు దరఖాస్తులో మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, చిరునామా తెలిపినట్లయితే గూగుల్ మీట్‌లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్టల్ సర్వీసులకు సంబంధించిన తమ ఫిర్యాదులను 47వ డాక్ అదాలత్ అని పోస్టల్ ఎన్వలప్ కవర్‌పైన రాస్తూ కె.శ్రీకాంత్ సహాయ సంచాలకులు, పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్ హైదరాబాద్-500001. చిరునామాకు పంపించాలని తెలియచేశారు.

## ఎమ్మెల్యే చొరవతోనే చెరువుల్లోకి నీళ్లు

*జనగామ, సెప్టెంబరు 4 (ప్రభాతవార్త) :* ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతోనే పల్లగుట్ట, చిల్పూరు కృష్ణాజీగూడెం చెరువుల్లో నీళ్లతో నిండాయని సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం చిల్పూరు గుట్ట మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గండిరామారంనుంచి కుడి కాలువ ద్వారా గేట్ వాల్ నుంచి నీళ్లను చెరువుల్లో నింపాలని ఎమ్మెల్యే డియం శ్రీహరి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకోగా చెరువులన్నీ నీటితో నిండాయని, ఈసందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తంచేస్తూ పల్లగుట్ట గ్రామంలో వెంకటాద్రి చెరువు వద్ద కడియం శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు గడ్డమీది సురేష్, జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, పాక్స్ వైస్‌చైర్మన్ నాగరాజు, బొట్టు చేరాలు, అధికా ప్రతినిధి సునీల్, గ్రామశాఖ అధ్యక్షులు ధార రాజు, జేడీ ఆనందం, రత్నాకర్‌రెడ్డి, సంపత్, రాజు, మల్లేశ్, కోటి, జక్కుల రాజయ్య, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వల్ల పంటలు ఇండ్లు కోల్పోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

వర్షాల వల్ల పంటలు ఇండ్లు కోల్పోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎంఐన్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కులీ సంఘాలు డిమాండ్ చేశారు.గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వలన నర్సంపేట డివిజన్ పరిధిలో అనేక గ్రామాలలో వరి,పత్తి మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కొన్ని గ్రామాలలో వర్షాల దాటికి పూరి గుడిసెలు,రేకుల షెడ్డు లాంటి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యావని వెంటనే వీటికి నష్టపరిహారంగా పంట దెబ్బతిన్న రైతన్నకి ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఇల్లు కోల్పోయిన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని సిపిఐ



ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఏ రాజేందర్ అఖిల భారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్కలు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పడుతున్న భారీ వర్షాలకి గ్రామాల్లోని రైతన్న పండించిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి భారీగా వరద నీరు రావడం వలన అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని చెరువులు కుంటలు కాలువలు తెగిపోవడం వలన చేతికి అందిన పంటలు నోటికి అందకుండా పోయాయని దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు తీరక అప్పుల పాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం భోగి సారంగపాణి, డివిజన్ నాయకులు ఆకుతోట రాజు,బిజినెస్ రవి, బుర్ర వీరస్వామి, సాంబన్న తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు.స్థానిక సమస్యలపై ఎంసిపిఐయు పోరుబాట కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను సందర్శనార్థం బుధవారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ శివారులోని నేలవాలిన వరి పంటను ఎంసిపిఐయు,ఏఐకేఎఫ్ అఖిల భారత రైతు సమైక్య నాయకులు సందర్శించారు.అనంతరం ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,రైతు సంఘం జిల్లా నాయకులు కేశెట్టి సదానందం మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పత్తి మొక్కజొన్న వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వేలాది రూపాయలు వెచ్చించి తెచ్చిన మిర్చి నారు వర్షాలకు తీవ్రంగా దెబ్బదిని రైతులు నష్టపోయారని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను సందర్శించి పంట నష్టం అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని వారు డిమాండ్ చేశారు.నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. నాయకులు అనుమాల రమేష్, గుర్రం రవి, దండు సమ్మయ్య, రైతులు కందికొండ సాంబయ్య, బండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షం మిగిల్చిన నష్టం

### -పాడిగేడెలను కోల్పోయిన రైతు

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఓ పాడి రైతు జీవన బృతిని కోల్పోయారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని వల్లబ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఈసంపెల్లి స్వామి అనే వ్యక్తి పాడిగేడెలను పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. పాలఉత్పత్తే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్వామికి వరదలు తీరని నష్టాన్ని కలిగించాయి. తనకు ఉన్న ఆరు పాడిగేడెలను మేపుక రావడం కోసం రోజువారిలాగానే ఈ నెల 31న పాఖాల ఆయకట్టు ముత్యాలమ్మ రేవులో గేడెలు మేపుతుండగా గేడెలు వాగులో పడి కొట్టుకు పోయాయి. దీంతో స్వామి ఇట్టి విషయాన్ని పలువురు రైతులకు చెప్పగా రెండు గేడెలను సురక్షితంగా కాపాడగలిగారు. మరో రెండు రోజులు వరదలో కొట్టుకు పోగా మృతిచెందిన రెండు గేడెలను కనుగొన్నారు. ఆరు గేడెలలో నాలుగు గేడెలు మృతిచెందడంతో రైతు కన్నీటి మున్నీరుగా విలపిస్తున్నారు. ఒక్కో గేదె రూ.70 నుంచి రూ.90వేల ధర ఉంటుందని నాలుగు గేడెలు మృతిచెందడంతో రూ.3లక్షలకు పైగా మృతిచెందినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం అందించడం కోసం పంచనామా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని బాధితుడు వేడుకున్నాడు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -వైద్యాధికారి రవీందర్

నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



వర్షాకాలం సీజన్‌లో వర్షపు నీటితో పాటు మురు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి రవీందర్ సూచించారు. మండలంలోని కన్నారావుపేట గ్రామంలో బుదవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడంతో పాటు గ్రామంలోని వీదులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాచిచల్లార్చిన మంచినీళ్లను సేవించాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకూడదని ఆయన పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ చికెన్‌గున్యా వంటి వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్యాధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచుకోవాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హమీద్‌షా, లావణ్య, స్థానిక ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు మరో నాలుగు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లుగా వాతావరణ శాఖ తెలియజేసిందని మండల ప్రజలు ఈ భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ బీ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వృద్దులు, పిల్లలు అవసరమైతే తప్పా బయటికి రాకూడదన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు చెరువులు, కుంటలు, కాల్వలు నిండుకుండలా ఉండటం చేత అలాంటి ప్రాంతాలకు ఈతకోసం వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన మండల ప్రజలను కోరారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు వాతావరణ అనుకూలతను బట్టి వేటకు వెళ్లాలని ఆయన తెలియజేశారు. దూర ప్రయాణాలు చేయాలనుకునే వారు ఆ ప్రయత్నాన్ని వాయిదా వేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనుకోకుండా ప్రమాదవశాత్తు ఎలాంటి ఆపద సంబవించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించి తగు సాయం పొందాలని ఆయన కోరారు. మండల ప్రజలు పోలీస్ శాఖ సూచనలను పాటించి, శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

**–గణేష్‌మండపాలకు అనుమతి తప్పనిసరి....**

ఈ నెల 7న ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసే గణపతి మండపాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని స్థానిక ఎస్ఐ బి.ప్రశాంత్‌బాబు మండల ప్రజలకు తెలిజేశారు. దీనికి సంబందించిన పోలీస్ వెబ్‌సైట్ అన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉందని ఈ ఆన్‌లైన్‌లో దరఖాస్తు అప్లోడ్ చేసుకొని డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రాకపోకలపై అప్రమత్తంగా ఉండాలి

### - ఎంపీడీవో దయాకర్

నెక్కొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలలకు వచ్చేటప్పుడు తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్లే లాగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని నెక్కొండ ఎంపీడీవో దయాకర్ కోరారు.నెక్కొండ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను బుధవారం సందర్శించారు.మండలంలోని అప్పలరావుపేట ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలతో పాటు పలు పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు స్థితిగతులపై ఆరా తీశారు.విద్యార్థుల ఉపాధ్యాయుల నమోదును పరిశీలించారు.

## పరిసరాలను పరిశుభ్రతపై కళాజాత

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



పట్టణంలోని సిద్దార్థనగర్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీంలీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీపై ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం, ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని, అదేవిధంగా వచ్చింది వర్షాకాలం కావున ఈగలు, దోమలు, చెత్తాచెదారం ఇంటి చుట్టుపక్కల లేకుండా పట్టణ ప్రజలంతా కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోజన తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగల రవీందర్, రమేష్, నవీన్, సూరయ్య, భాస్కర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



రాభోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి ఎన్నికలను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివచరణ్‌రెడ్డి, జిల్లా అద్యక్షుడు పరమేష్, నియోజకవర్గ అధ్యక్షులు సందీప్, స్థానిక మండల అధ్యక్షులు పురుషోత్తమ సరేష్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల రమాకాంత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, రాజు, సురేష్, నాగరాజు, శివ, మధు, కుమార్, ప్రశాంత్, రంజిత్, పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

బిఎంఎస్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు దేశ వ్యాప్త, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బీఎంఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్ ఆద్వర్యంలో గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల 13న నాగపూర్‌లో జరిగిన పతాధికారుల సమావేశంలో దేశ వ్యాప్తంగా కోలిండియా, సింగరేణి బొగ్గు పరిశ్రమలో కార్మికుల సమస్యలను సాధించటం కోసం సెప్టెంబర్ 3 నుండి 10 వరకు ఏరియాల వారిగా, సెప్టెంబర్ 26న జీఎం కార్యాలయాల ముందు, ఈనెల 30న చలో కొత్తగూడెం కార్యక్రమంను చేపట్టాలని నిర్ణయించటం జరిగిందన్నారు. కోలిండియాలోని అన్ని



అనుబంద కంపనీలలో యూనియన్ సభ్యత్వ దృవీకరణ నమోదు పద్దతి కొనసాగాలని, 11వ వేతన ఒప్పందంలో ఆమోదించిన అన్ని డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, కోలిండియా, సింగరేణి అన్ని కంపనీలలో సూపర్ స్పెషాలిటి వైద్య సదుపాయం కల్పించాలని, వైద్య అధికారులను, పారా మెడికల్ సిబ్బందిని నియమించి పరికరాలను సమకూర్చాలని కోరారు. కోలిండియా, సింగరేణిలో క్యాడర్ స్కీంలను సవరించి బదిలీ వర్కర్ పేరును గౌరవ ప్రదంగా మార్చాలని కోరారు. కోలిండియా, సింగరేణిలో పనిచేస్తున్న మహిళలకు సాధికారతకోసం ఒక కమిటీనీ ఏర్పాటు చేయాలని, కోలిండియాలో బొగ్గు గనుల కోసం భూసేకరణకు పరిహారం పెంచాలని, సిపిఆర్ఎంఎస్ పధకం కింద నగదు రహిత చికిత్స కోసం స్మార్ట్ కార్డులను అందజేయాలని, సింగరేణిలో కోలిండియా మాదిరిగా 50 వేలు చెల్లించాలన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ పెంచాలని, పెంచిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను చెల్లించాలని సామాజిక భద్రత, జీతం, అలవెన్స్ వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు పాండ్రాల మల్లేష్, బ్రాంచీ కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, కొత్తూరి మల్లేష్, బర్ల నారాయణ, ఓరం లక్ష్మణ్, బోయిన వెంకటస్వామి, ఎండి యూసుఫ్, కడారి శంకర్, బి నారాయణ, అడప రాజు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటరు లేని వినియోగదారులకు సువర్ణ అవకాశం

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

విద్యుత్ మీటర్లు లేకుండానే చాలా మంది పేదలు విద్యుత్ ఉపయోగించుకుంటున్నారని, వీరికి ఉచిత విద్యుత్ అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని భూపాలపల్లి డీఈ నాగరాజు తెలిపారు. విద్యుత్ మీటర్లు లేని కారణంగా గృహజ్యోతి పథకం వర్తించడం లేదని, ఈనెల 17 నుండి 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. 15వ తేదీ వరకు విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు కొత్తగా కనెక్షన్ ఇచ్చి ఆ తర్వాత గృహజ్యోతి కోసం ధరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పించిందన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి అదే నెల నుంచి గృహజ్యోతి కింద జీరో బిల్లులు ఇవ్వనున్నామని, పట్టణంలో సెప్టెంబర్ 15వ తేదీ వరకు విద్యుత్ సిబ్బంది పేద కుటుంబాలకు అవగాహన కల్పించి మీటర్ల కోసం ధరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 15వ తేదీ వరకు ధరఖాస్తు చేసిన కుటుంబాలకు సెప్టెంబర్ 17వ తేదీన ప్రారంభం అయ్యే ప్రజాపాలనలో గృహజ్యోతి కింద ధరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. కొత్త మీటరుకు డెవలప్‌మెంట్ చార్జీల కింద రూ. 708, సెక్యూరిటి డిపాజిట్ కింద రూ. 200, అప్లికేషన్ చార్జీలు రూ. 29.50 మొత్తం రూ. 937.50 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

## రైతులందరికి పంట రుణాలు ఇవ్వాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

పట్టాలు పొందిన రైతులందరికి పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అటవి పట్టాలు రెండు దఫాలుగా పంపిణీ చేయగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 5వేల పైచిలుకు రైతులకు పదివేల ఎకరాల వరకు పట్టాలు పొందారని, పట్టాలు వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా ఎలాంటి పంట రుణాలు ఇవ్వకపోవటం వలన పంట పెట్టుబడి కోసం ప్రవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలు చెల్లించలేక అప్పుల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా లావాణి పట్టాలు పొందిన రైతులకు సైతం పూర్తి స్థాయిలో రుణాలు ఇవ్వటం లేదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాజు, మనేటి బాపు, పోలం పోచయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉత్తమ ఉపాద్యాయులకు సన్మానం

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా జరిగే ఉపాద్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాద్యాయులను జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిక కాబడిన జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహితలు సకాలంలో హాజరై సన్మానాన్ని స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ నిలుపుదల చేయాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*



ఎస్సీ బ్యాక్‌లాగ్ ప్రమోషన్ పోస్టును అగ్రకులస్తులకు కేటాయించటం నిలుపుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటికే ఓసీపీ 02లో కన్వేయర్ ఆపరేటర్, కేటికే 1లో పంప్ ఆపరేటర్ పోస్టులను ఎస్సీ బ్యాక్‌లాగ్ కింద భర్తి చేయాల్సి ఉండగా నాలుగు సంవత్సరాలుగా జాప్యం చేశారని అన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులలో ఎస్సీలకు కేటాయించకుండా అగ్ర కులస్తులకు కేటాయించటం ద్వారా అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే అట్టి పోస్టులలో ఎస్సీ బ్యాక్‌లాగ్ వారికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎంవి రావు, నాయకులు కొచ్చేర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఏఐటియుసి సన్మానం

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా లోని కేటికే 5వ గనిలో సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేసిన చంద్రశేఖర్‌రావు బదిలీపై జీడీకే 11ఏకు వెళుతున్న క్రమంలో ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, బ్రాంచీ సహాయ కార్యదర్శి ఎండి ఆసీఫ్‌పాష ఆద్వర్యంలో బదిలీ అధికారికి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం సేఫ్టీ అధికారిగా బదిలీపై వచ్చిన ఎం జాన్సన్‌ను ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణమూర్తి, తిరుపతిరెడ్డి, ప్రకాష్, ఆంజనేయనాయక్, క్రాంతి, కుమరస్వామి, బోగ రమేష్, కృష్ణారెడ్డి, సదయ్య, ప్రభాకర్, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, రాజేందర్, సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

*రేగొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని బుధవారం మండలకేంద్రానికి చెందిన ప్రెస్‌క్లబ్ బృందం పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి పెంట రవి తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మండల ప్రెస్‌క్లబ్ కోశాధికారి రహీం పాషా, ఉపాధ్యక్షులు బండి కమలాకర్, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, సీనీయర్ రిపోర్టర్ కటకం రాజులు కొమురయ్యకుటుంబాన్ని పరామర్శించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. వారివెంట రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారపు రాజేందర్ తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## లాభాల వాటా 35 శాతం చెల్లించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు గత ఏడాది వచ్చిన లాభాల నుండి 35 శాతం వాటాను ప్రకటించి అందజేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ ఉపాద్యక్షుడు బడితెల సమ్మయ్య డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ అద్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి సంబందిత అధికారులకు వినతి పత్రం అందజేయటం జరిగిందన్నారు. ఈసందర్భంగా బడితెల సమ్మయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరం ముగిసిన అనంతరం సింగరేణిలో లాభాలను ప్రకటించిన అనంతరం కార్మికులకు వాటాను అందజేయటం ఆనవాయితిగా మారిందని అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు మాసాలు గడుస్తున్నా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం లాభాలను ప్రకటించలేదని, ఇప్పటికైనా స్పందించి కార్మికులకు వాటాను 35శాతం చెల్లించాలని కోరారు.

## భూపాలపల్లి ఏరియా క్రీడల క్యాలండర్ విడుదల

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో క్రీడల క్యాలండర్‌ను ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ విడుదల చేసినట్లు అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు. ఈనెల 7న వాలీబాల్, 8న షటిల్, టేబుల్ టెన్నిస్, బాడీ బిల్లింగ్, వైట్ లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, ఈనెల 9న బాస్కెట్‌బాల్, 10న కబడ్డీ, 11న బాల్ బాడ్మింటన్, 12న పుట్‌బాల్, 14న లాన్‌టెన్నిస్, 15న కల్చరల్, 22న క్యారమ్స్, చెస్, 28న హాకీ, అక్టోబర్ 6న అద్లేటిక్స్, 7న స్విమ్మింగ్, 25, 26 అక్టోబర్‌న క్రికెట్ క్రీడలను నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు.

## స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా తిరుమల్

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా కేటికే 6వ గనికి చెందిన హాలర్ ఆపరేటర్ వై తిరుమల్ ఎంపికయ్యారు. కాగా తిరుమల్ లాన్ టెన్నిస్‌లో మూడు సార్లు కోలిండియా స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించగా కంపనీ స్థాయి పోటీలలో పలు సార్లు మెడల్స్ సాధించటం జరిగింది. లాన్‌టెన్నిస్‌తో పాటు పుట్‌బాల్ తదితర క్రీడలలో ప్రావిణ్యం కలిగిన తిరుమల్‌ను ఈ ఏడాది కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ జీఎం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నియామకం పట్ల పలువురు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేటికే 3 ఫిట్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా రాజయ్య

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే3 అండర్‌గ్రౌండ్ ఐఎన్‌టి యుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రట రీగా బేరి రాజయ్యను నియమించి నట్లు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం గని మేనేజర్‌కు నియామకపు పత్రంను అందజేశారు. నాయకులు సదయ్య, కే శంకర్, చీర్ల రాజేష్, హరిక్రిష్ణ, ఆర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ జేఏసి నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, సెప్టెంబర్04, ప్రభాతవార్త*



విద్యుత్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ టీజీ ఎన్పీడీసీఎల్ జయశంకర్ భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ పరిధిలో బుధవారం యూనియన్‌లకు అతీతంగా ఆర్టిజన్ జిల్లా జేఏసి కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా తిప్పారపు రాజు, కన్వీనర్‌గా మొత్కూరి కోటి, కో చైర్మన్ ఎల్ రాజయ్య, కో కన్వీనర్ కోసరి భాస్కర్, ట్రేజరర్ దస్యాపు స్వామి, కమిటీ మెంబర్‌లుగా చిలువేరు శ్రీధర్, విద్యాసాగర్, దాసు, రామయ్య, కొత్తూరు మదు, బామన్లపల్లి రమేష్, సెక్షన్ ఇంచార్జీలుగా చారి, రాజు, ప్రశాంత్, తిప్పరపు శ్రీనివాస్, శ్రీకాంత్, మూర్తి, యాళ్ల సురేందర్, తిరుపతిరెడ్డి, విజేందర్‌లు ఎన్నికయ్యారు.

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం దోర్నకల్ మండలంలోని ములకలపల్లి సబ్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్‌క్యాంపును సందర్శించి పరిశీలించారు. హెల్త్ క్యాంపులో రిజిస్టర్‌లను, రికార్డులను పరిశీలించి ఎంతమంది వ్యాదులకు గురయ్యారు, ఎంతమందికి మందులు అందజేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్‌సివిడిసి జిల్లా అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డాక్టర్ కనకదుర్గ, ఏఎన్ఎంలు స్వరూప, నీలవేణి, ఆశాలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మరిపెడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త



రాష్ట్రంలో 5లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, మిరప పంట నష్టం జరిగిన వారికి ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం అందించాలని సిపిఐ(ఎం) గుండెపూడి గ్రామశాఖ కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని పంటనష్టపోయిన ప్రాంతాలను సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పంటనష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారాన్ని తక్షణమే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగడి రాములు, అల్లీ శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, కొమురయ్య, షరీఫ్, బాసు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో రైతులు అధికారులకు సహకరించాలి

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షానికి పంటనష్టపోయిన వివరాలను సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలో జమాండ్లపల్లి గ్రామంలో పంటనష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 4253ఎకరాల్లో వరి, 235ఎకరాల్లో పత్తి, 214ఎకరాల్లో మొక్కజొన్న, 500ఎకరాల్లో మిరప పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందన్నారు. ఇట్టి వివరాలపై ఎఈవోలు, ఎవోలు కలిసి క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. మండలంలోని మున్నేరువాగు పరివాహక ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో చెరువులు, కుంటలు అలుగులు పోయడం, చెరువుల కట్టలు తెగడం వల్ల పంటనష్టం జరిగిందని పెర్కొన్నారు. రైతులు గాడిపల్లి సోమయ్య, రవీందర్‌రెడ్డి, గోవర్ధన్, రావుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:

జ్వరాల భారిన పడకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నోడల్‌వైద్యాదికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్ట్య బుధవారం మండల పరిధి కోట్యానాయక్ తండా గ్రామంలో వైద్యసిబ్బందితో కలిసి ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 80మందిని పరిక్షీంచి మందులు అందజేయడం జరిగిందన్నారు. ఎంపిడిఓ మంగమ్మ, ఎంఎంఓ అజాద్‌చంద్రశేఖర్, హెచ్ఎం రామచంద్రు, ఎఎస్ఓ సురేష్, డాక్టర్ అనిత, పంచాయితీ కార్యదర్శి రమేష్, తదితరులున్నారు.

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య**

మరిపెడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త



రాష్ట్రంలో విస్తారంగా కురిసన వర్షాలకు వరద తీవ్రతతో ముంపుకు గురైన వరద బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బాలినె ధర్మారం గ్రామంలో ముంపుకు గురైన దళిత కాలనీని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం వరద తీవ్రతతో ఆకేరువాగు ఉప్పొంగి సీతారాంతండా, బాలినె ధర్మారం, ఉల్లెపల్లి, తేజావత్‌తండా, భూక్యతండా తదితర ప్రాంతాల్లో ముంపుకు గురైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాత్రిసమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గుట్టలవైపు పరుగులు తీసినట్లు పెర్కొన్నారు. ధర్మారం గ్రామంలో 40కుటుంబాలు వరద తాకిడికి తడిసి ముద్దైయ్యాయని ఆకేరువాగు ప్రక్కనే ఉన్న దళితకాలనీలో 21కుటుంబాల ప్రజలు ప్రమాదం నుండి బయట పడ్డారన్నారు. వీరంత సర్వస్వం కోల్పోయారని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరయ్య, గోపయ్య, వెంకన్న, మైసయ్య, మల్లయ్య, అనసూయ, రామన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరుగుదలకు కృషి చేయాలి

గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరుగుదలకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములు వైద్యసిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఆసుపత్రిలోని వార్డులను, పరిసరాలతో పాటు రికార్డులను పరిశీలించి పలుసూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యసేవలను, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్య ఎక్కువ ఇబ్బంది ఉన్న కేసులను జిల్లా ఏరియా ఆసుపత్రికి సిఫారస్ చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల ఆప్యాయతగా పలకరిస్తు బాధలను తెలుసుకొని నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హనుమంతరావు, హెడ్‌నర్సు స్వాతి, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

**పెండింగ్ వేతనాలు అందించాలని వినతి:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా పనిచేస్తున్నా గత 9నెలలుగా వేతనాలు అందడం లేదని పెండింగ్ లేకుండా వేతనాలు అందించాలని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జిల్లా వైద్యశాఖ సూపరిండెంట్ డాక్టర్ వెంకట్రాములకు వినతిపత్రం అందించి కోరారు. ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్‌గా పనిచేస్తున్న 13మందికి వేతనాలు అందడం లేదని ఆర్థికంగా కుటుంబం భారంగా ఉందని వెంటనే పెండింగ్ లేకుండా వేతనాలు అందించాలని కోరారు. వినతికార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## 5న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళ

మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త

అపోలో ఫార్మసిలో హైద్రాబాద్, మరిపెడలో అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు ఈ నెల 5న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో ఉన్న ఫార్మసిస్ట్, ఫార్మసి అసిస్టెంట్, అప్రెంటిస్‌షిప్ ట్రైనీలుగా డిఫార్మసి, బి.ఫార్మసి/యంఫార్మసి, ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీతో పాటు మెడికల్ స్టోర్‌లో అనుభవం ఉన్న వారికి వారి విద్యార్హతకు అనుగుణంగా అవకాశం కల్పించడం జరుగుతుందని ఇట్టి పోస్టులకు 18-35మద్య వయసు గల అభ్యర్థులకు పోస్టును బట్టి నెలకు 11నుండి 25వేల వరకు వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 5న జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు జరిగే జాబ్‌మేళాలో తమ విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడెటాతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సంస్థ హెచ్.ఆర్ రఘుపతి నెం.8247656356 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పంటనష్ట వివరాలు సేకరించాలి

మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి రైతులు నష్టపోయిన పంటల వివరాలను సేకరించాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, గార్ల, కొత్తగూడ, గంగారం మండలాల వ్యవసాయ అధికారులు ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే నెంబర్ల వారిగా వివరాలు సేకరించాలని తప్పుడు వివరాలు నమోదు చేస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎవోలు, ఎఈవోలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దు**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,సెప్టెంబర్4,ప్రభాతవార్త

జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ అత్యవసరమైతే తప్పా బయటకు రావోద్దని ప్రయాణాలు మానుకోవడం మంచిదన్నారు. ఎద్దైనా ప్రమాధం జరిగితే డయల్100కు సమాచారం అందించాలని, పోలీస్‌శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీస్ వారు విదించిన ఆంక్షలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందున్నారు.

## సేవా స్పూర్తితో ముందుకు సాగాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్4,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సేవాస్పూర్తితో ముందుకు సాగాలని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ పెరుమాళ్ల అనిత అన్నారు. బుధవారం సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు జన్మదినం సందర్భంగా ఆయన మిత్రులతో కలసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ సమాజంలో అబాగ్యులకు మనవంతు సాయమందించి ఆదుకోవాడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరు సేవా స్పూర్తిని చాటాలని అప్పుడే జీవితానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు. డాక్టర్ నాగరాజు, శంతన్‌రామరాజు, తూళ్ల వెంకన్న, కిరణ్‌కుమార్, అనూష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన రోడ్డు,చెరువు గండి పనులు చేపట్టాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన చెర్వు తెగడంతోపాటు రొడ్డు ధ్వంసమైనందున తక్షనమే అధికారులు మరమత్తులు చేపట్టాలని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు తూళ్ళ వివేక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...చెర్వు తెగడంతో చెరువు కింద ఉన్న దాదాపు 12వందల ఎకరాల పంటపోలాలు ముంపుకు గురై,మట్టిమేటలు పెట్టి సాగుకు అనుకూలంగా లేకపోగా, చెరువు నీరు గండిపడి



వృధాగా వెళ్ళిపోవడంతో కాలమై,కరువు నెలకొన్న వింతైన పరిస్థితి నెలకొందన్నారు.దానికి తోడు గ్రామానికి వచ్చే రహదారి ధ్వంసం కావడంలో గ్రామానికి ఏలాంటి వాహనాలు, చివరకు అవత్కాల సమయంలో వచ్చే 108వాహనం కూడ రాకుండ దారుణమైన పరిస్థితి నెలకొందన్నారు.ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ గ్రామాన్ని సందర్శించినప్పటికి రైతుల గురించి గానీ,చెరువు కట్ట,రోడ్డు నిర్మాణం గురించి మాట్లాడకపోవడం బాదాకరం అన్నారు.ఇప్పటికైన ఎమ్మెల్యే స్పందించి గ్రామ సమస్యలు తీర్చి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చొరవచూపాలని కోరారు.

## వరుద బాధితులకు రెడ్‌క్రాస్ సహకారం

నెల్లికుదురు,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు గండి పడి ఊరుమొత్తం నీటితో నిండి పోయిన క్రమంలో నిరాశ్రయులైన బాదితులను ఆదుకునేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ వారు ముందుకొచ్చి బాదితులైన ఎస్సి కాలనీతో పాటు గ్రామంలోని ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు నిత్యవసర వస్తువులతో పాటు దుప్పట్లను స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు,మండల ప్రత్యేక అధికారి మరియన్న,ఎంపిడిఓ బాలరాజులతోపాటు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు పివి ప్రసాద్,ఉపాధ్యక్షులు నెహ్రునాయక్,కోశాధికారి మాదవపెద్ది వెంకటేశ్వర్లుల చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. డిటి తరంగిణి,గ్రామ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకారణంగా తొలగించారని, కొనసాగించాలని వినతి

ఇనుగుర్తి,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీల్లో పార్టుటైం ఉద్యోగులుగా విదుల నిర్వర్తిస్తున్న ఉద్యోగులను అకారణంగా తొలిస్తున్నట్లు ఉత్వర్వులు ఇవ్వడంపట్ల తీవ్రంగా నష్టపోతున్నామని, తక్షణమే కొనసాగించేలి చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్‌కు సంబందిత ఉద్యోగుల వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ...ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఉద్యోగులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ప్రసాద్,అనసూర్య,రాధిక,స్వాతి,పావని,వినోద్ తదితరులున్నారు.

## వరద తాకిడికి పాడైన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఇనుగుర్తి,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలో స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ పర్యటనలో బాగంగా బుధవారం వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు మండల కేంద్రం నుండి అన్నారం వైపు వెళ్ళు రహదారి వెంబడి వరుదకు కొట్టుకు పోయిన మోరిని,చిన్ననాగారం గ్రామానికి చెందిన ఎర్రకుంట చెర్వు గండి పడిన ప్రాంతాన్ని,ఇనుగుర్తి నుండి సీతారాంపురం రోడ్డు మోరిలను,అదే విదంగా వరుదకు కూలిన ఇండ్ల బాదితులను ఇలా పలు సమస్యలను సందర్శించి పరిశీలించారు.తాము అన్ని పనులను త్వరలో చేపట్టె విదంగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివిద గ్రామాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ,నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రికి రూ.1.12లక్షల సామాగ్రి వితరణ

బచ్చన్నపేట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :



సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రికి ఆపరేషన్ థియేటర్‌లో రూ.61,500విలువగల ఏసీతోపాటు రూ.45వేల విలువగల పరికరాల శుద్దీకరణ యంత్రం, అదేవిధంగా రూ.11వేల విలువైన నీటి శుద్ధి యంత్రాన్ని వితరణ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు చీఫ్ ఎగ్జిక్యూటీవ్ సరిత, మేనేజర్ విజయ్, కోఆర్డినేటర్ కస్నారెడ్డి, లూయిస్‌రెడ్డి, సోషల్ వర్కర్ సురేష్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రసన్న కృష్ణ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రావిరాల వరద బాదితులకు

### మాజీ ఎంపి నిత్యవసర వస్తువులు పంపిణీ

నెల్లికుదురు,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుకట్ట తెగి గ్రామం ముంపుకు గురై,ఊరంతా నీటిలో మునిగి ప్రాణాపస్థితి నుండి బయటపడి నిరాశ్రయులైన బాదితులను మాహబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత బుధవారం ఇంటింటిని కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తు వారి బాదలను తెల్సుకుని తాము మీ వెంట ఉన్నామని,ఏలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రకృతి వైపరీత్యాలు వస్తుంటాయని అలాంటప్పుడే ధైర్యంగా నిలవడాలని,తాము కలెక్టర్ తోపాటు మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు చేపడుతామని,ఎవ్వరు అద్దైర్య పడొద్దని భోరసా కల్పించారు.అనంతరం గ్రామంలోని 130కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం,కందిపప్పు,ఉప్పు,చక్కెర,వంటనూనె,చింతపండు,ఉల్లిపాయలు,కారం,పసుపు.కూరగాయలు,పాలు,బ్రెడ్ తదితర వస్తువులను దగ్గరుండి వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బారాస నాయకులు మాజీ జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,వరుపాటి వెంకట్‌రెడ్డి,బాలాజీ నాయక్,ఎర్రబెల్లి నవీన్‌రావు,యాసం రమేష్,బోజ్యా నాయక్,నల్లాని ప్రవీణ్‌రావు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త



మండలంలోని గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత నివేదికలను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల సిబ్బందిని ఆదేశించారు.బుధవారం మండల కేంద్రంలో వరద తాకిడికి గురై నష్టపోయిన రైతులు అంకం రామకృష్ణ పంటపొలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు విజయ చందర్,మ oడల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,విస్తరణ అధికారులు బాబు,విష్ణు,శరత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారమైన భోజనం అందించాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ పరిశీలించారు.అంతకు ముందు గ్రామంలో వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాదితులను వివరాలను తెలుసుకుని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రేమ్‌కుమార్,ఎంపిడిఓ మాదవి,ఆర్ఐ అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌బిఎస్‌కె టీం అంగన్‌వాడీ సెంటర్లు సందర్శన

జనగామ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :
దేవరుప్పుల మండలకేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం సందర్భంగా పిల్లల ఎత్తు, బరువులు చూశారు. పిల్లల పోషణ స్థితిని వారి తల్లులకు వివరించారు. బాలామృతం కోడిగుడ్లు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఇంటింటికి ఇచ్చారు. పిల్లల లోప పోషణ అదనపు ఆహారం



ఎదుగుదల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆర్‌బిఎస్‌కె టీం వారు దేవరుప్పులలోని ఐదు అంగన్‌వాడీ సెంటర్లలో సందర్శించారు. పోషణ పదార్థాలు సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, ఆర్బిఎస్కె డాక్టర్ రజనీకార్, ఏఎన్ఎం దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, సులోచన, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో జరిగిన పంటల నష్టాన్ని సర్వే చేసి సంబంధిత రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ డిమాండ్ చేసారు. ఎంసిపిఐయు మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం నీట మునిగిన పంటలను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నూకల ఉపేందర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మండలంలోని పాకాలవాగు వెంబడి, చెరువులు, కుంటల కింద సాగు చేస్తున్న వరి, మక్కజొన్న, పత్తి, మిర్చి తదితర పంటలు ఇసుక మేటలు వేసి కొట్టుకుపోయిన మట్టి వంపు ప్రాంతాల్లో జాలువడి పంటలు పూర్తిగా పాడైపోయాయన్నారు. రైతులు ఒక్కో ఎకరానికి రూ.20 వేల నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. అధికారులు వెంటనే పంట నష్టంపై సర్వే చేయాలని, సకాలంలో



ప్రభుత్వానికి నివేదికలు అందించి రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, బండారి సత్యం, కుంచపు మహేందర్ పాల్గొన్నారు.

# ప్రజలు అధైర్య పడవద్దు

## ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

వర్ష భీభత్సానికి ఇబ్బందులు పడ్డ ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. కేసముద్రంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. కేసముద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నుండి అమరవీరుల స్థూపం వరకు, అక్కడి నుండి బడితండా వరకు వరద నీటి ముంపుకు గురైన పలు కిరాణం దుకాణాలు, ఫర్టిలైజర్ షాపులు, నివాసగృహాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యేను చూసిన ప్రజలు ఒక్కసారిగా ఉద్వేగానికి గురై తమ ఇబ్బందులను ఏకరవు పెట్టారు. అమరవీరుల స్థూపం వద్ద ఉన్న కాలువ పైపులు మార్చి పెద్దవి పెట్టాలని, హైస్కూల్ కాలువపై నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని విజ్ఞప్తి చేసారు. కాగా వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టేందుకు అధికారులను ఆదేశిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



వరద ఉధృతికి తెగిపోయిన ఉప్పరపల్లి చెరువు కట్టను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. పంటలు మునిగిపోయిన రైతులు ఆందోళన చెందవద్దని ఎకరానికి రూ.10వేల చొప్పున ప్రభుత్వం పరిహారం అందజేస్తుందన్నారు. తెగిన చెరువు కట్ట మరమ్మతులను వెంటనే చేపట్టాలని అక్కడి నుండే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, సమ్మయ్య, బట్టు శ్రీనివాస్, పరిగె విజేందర్, సాంబయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోమట్లగూడెం వాగును పరిశీలించిన డీఎస్పీ

గంగారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని కోమట్లగూడెం-కాటినాగారం మధ్యలో ఉన్న వాగు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో మానుకోట డిఎస్పీ తిరుపతిరావు బుధవారం సాయంత్రం వాగును సందర్శించారు. అంతకు ముందే గంగారం పోలీసుల ఆధ్వర్యంలో ఈ వాగు వైపు ఎవరు వెళ్లకుండా ట్రాక్టర్లు అడ్డుపెట్టి కాపలా ఉన్నారు. వాగును పరిశీలించిన డిఎస్పీ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న వాగులను ప్రజలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అవసరం ఉంటేనే తప్ప ఎవరు కూడా బయటకు రావద్దని తెలిపారు. డిఎస్పీ వెంట గూడూరు సిఐ బాబురావు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రైలు సర్వీసులు

కేసముద్రం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేసముద్రం మండలంలో ధ్వంసమైన రైల్వే ట్రాక్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టిన రైల్వే శాఖ ట్రాక్‌ను పునరుద్ధరించింది. భారీ వర్షాలకు మండలంలోని ఇంటికన్నె, తాళ్లపూసపల్లి శివారుల్లో రైల్వే ట్రాక్ ధ్వంసమైన విషయం తెలిసిందే. కాగా ట్రాక్ పునరుద్ధరణ తర్వాత హైదరాబాద్-విజయవాడ మార్గంలో రైలు సర్వీసుల పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. సుమారు 500 మందితో ఈ ట్రాక్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతికపదికన పూర్తి చేసారు. ట్రయల్ రన్‌లో భాగంగా బుధవారం విజయవాడ నుండి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును అధికారులు పంపించారు. యుద్ధప్రాతిపదికన ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రైళ్ల రాకపోకలను ప్రారంభించిన రైల్వే అధికారులకు ప్రయాణీకులు ధన్యవాదాలు తెలిపారు.

# హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓ

కేసముద్రం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

కేసముద్రంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి వి రాజేశ్వర్ బుధవారం సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న పాఠశాలలను సందర్శిస్తున్న క్రమంలో ఆయన కేసముద్రం పాఠశాలను కూడా సందర్శించారు. వరద ప్రభావానికి పాఠశాల ప్రహరీగోడ పూర్తిగా కూలిపోయిందని, తరగతి గదుల్లో మోకాళ్ల వరకు నీరు నిలిచి విద్యార్థుల పుస్తకాలు తడిచి ముద్దయ్యాయని, నాలుగు క్వింటాళ్ల మధ్యాహ్న భోజన బియ్యం కూడా తడిచిపోయాయని హెచ్‌ఎం తెలుపగా డిఇఓ వాటిని పరిశీలించారు. బురదమయమైన పాఠశాల ప్రాంగణాన్ని, విద్యుత్ సరఫరా లేని తరగతి గదులను డిఇఓ పరిశీలించారు. గ్రామపంచాయతి సిబ్బంది సహకారంతో పాఠశాల ఆవరణను, తరగతి గదులను శుభ్రం చేయించుకోవాలని హెచ్‌ఎం రాజుకు డిఇఓ సూచించారు. డిఇఓ వెంట ఎసిజిఇ శ్రీరాములు, జి శ్రీనివాస్, సదయ్య తదితరులు ఉన్నారు.






# రైతుకు ఆర్థికసాయమందించిన మాజీ ఎంపిపి

గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



వరద నీటికి పొలం మునిగిపోయి నష్టపోయిన రైతును మాజీ ఎంపిపి నూనావత్ రమేష్ నాయక్ పరామర్శించి ఆర్థికసాయమందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గూడూరు శివారులో నీట మునిగిన పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. బొమ్మాయికుంట కింద శివాలయం వీధికి చెందిన కసరబోయిన వీరమల్లు సాగు చేస్తున్న వరి పొలం వరద నీటికి కొట్టుకుపోయి నష్టపోయినట్లుగా తెలుసుకున్న రమేష్‌నాయక్ ఆ పొలాన్ని పరిశీలించి వీరమల్లును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ప్రభుత్వ పరంగా కూడా నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట హెచ్ శివ, మండల మల్లేష్, మూడు మహేష్, గొడుగు మునేష్, గోపగాని యాదగిరి ఉన్నారు.

# పొలాల్లో మందులు పిచికారి చేయవద్దు

## మండల వ్యవసాయాధికారి మాలిక్

గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తున్న కారణంగా పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా నిలిపివేయాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. అధిక వర్షాల నుండి పంటల సంరక్షణకు రైతులు కొన్ని యాజమాన్య పద్దతులు పాటించాలన్నారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో రైతులు తమ పొలాల్లో నిలిచి వున్న మురికి నీటిని తీసివేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత పత్తి రైతులు తమ పంటలకు కరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను పైపాటుగా మొక్కల మొదళ్లలో 7-10 సెం.మీ. దూరంలో పాదులు తీసి అందులో వేసి మట్టితో కప్పాలన్నారు. ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రాముల యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని కోరారు. ప్రస్తుతం పంటకు పిండి నల్లి రావడానికి ఎక్కువగా అవకాశం ఉన్నందున ఎసిఫేట్ ఒకటిన్నర గ్రాములు లేదా రెండు ఎంఎల్ ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారించడానికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా, ఆకు మచ్చ తెగులు కొరకు రెండున్నర గ్రాముల కార్బెండజిమ్‌తో మ్యాంకోజెబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల భాగంలో వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని కోరారు.

# అదృశ్యమైన వివాహిత చెరువులో పడి మృతి

గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట గ్రామంలో ఈనెల 3న తెల్లవారుజామున ఇంట్లో నుండి కనిపించకుండా పోయిన బైరి మమత అనే వివాహిత (25) అదే గ్రామ శివారులోని చెరువులో పడి మృతి చెందిందని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. నిండు గర్భిణిగా ఉన్న మమత ఇంటి నుండి అదృశ్యమైన విషయంపై ఆమె తల్లి యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న క్రమంలో బుధవారం ఉదయం మమత మృతదేహాన్ని గ్రామ చెరువులో కనుగొన్నట్లు తెలిపారు. గర్భిణిగా ఉన్న మమత మెడికల్ చెకప్‌కు వెళ్లినప్పుడు కడుపులో శిశువు ఆరోగ్యంగా లేదని వైద్యులు చెప్పినప్పటి నుండి మనోవేదనకు గురవుతున్నట్లు ఆమె తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్న నేపథ్యంలో అదే మనస్తాపంతో మమత చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఆమెది అనుమానాస్పద మృతిగా భావించలేమని, ఆత్మహత్యగా కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదికలు సిద్ధం చేయాలి

### బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన ప్రతి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలైన సిరోలు మండలం దుబ్బతండా, మోద్గులగూడెం, డోర్నకల్ మండలం ములకలపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల కారనంగా దెబ్బతిన్న గ్రామాలైన ములకలపల్లిలో 120, దుబ్బగడ్డతండాలో 45, మోద్గులగడ్డ తండాలో 40 గృహాలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో పక్కాగా సానిటేషన్ నిర్వహించి అంటువ్యాదులు, విషజ్వరాలు ప్రబలకుండా వైద్యశిభిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంట్లోని వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను పంపిణీ చేయాలని, వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గృహాలలో తడిసిన సర్టిఫికెట్స్, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు తదితర సర్టిఫికెట్లు కోల్పోయిన వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగులు, పశువులు, ప్రాణ, పంట, ఆస్తినష్టాల వివరాలు సేకరించుటకు ప్రత్యేక అధికారులను నియమించి సర్వే పూర్తి చేసి నివేదికలను అందజేయాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినందున జిల్లాలోని అధికారులందరు అందుబాటులో ఉండాలని, సెలవులో ఉన్న సిబ్బంది కూడా విధులకు హాజరై వరద బాధితులకు సహాయం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచించిన ప్రకారంగా జిల్లాలోని ప్రతి మండలానికి అధికారులను, ప్రత్యేక బృందాలను నియమించమని వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు వైద్యం, మౌలిక వసతుల కల్పన, నిత్యవసర సరకుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్, సీరోలు మండల ప్రత్యేక అధికారులు, జెడ్పీసీఈవో నర్మద, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, ఏడి ఎస్ఎల్ఆర్ నర్సింహమూర్తి, తహశీల్దారు కృష్ణవేణి, శారధ, ఎంపిడివో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ గురుకుల అద్దె భవనాలను యాజమాన్యమే మెరుగు పరచాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:**

అద్దె భవనాలలో కొనసాగుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఆయా భవనాల యాజమాన్యమే మరమ్మత్తులు చేయించి సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల స్థితిగతులపై ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అద్దె భవనాల యాజమానులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని సొంత భవనాలతో పాటు అద్దె భవనాల్లో కొనసాగుతున్న విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు తరగతి గదులు, వాటర్, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాల గురించి ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. అద్దె భవనాలలో గదులు, టాయిలెట్స్, డ్రైనేజీ, విద్యుత్ రంగులు వేయడం, డ్రైనింగ్ హాల్, తదితర మరమ్మత్తు పనులను భవన యాజమాన్యమే పూర్తి చేయాలన్నారు.



కాంపౌండ్ వాల్, భవనాలకు గ్రిల్స్ తప్పకుండా ఉండాలన్నారు. హసన్‌పర్తిలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలతో పాటు ఇతర పాఠశాలలు, కళాశాలల్లో నెలరోజుల్లోగా మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు, జిల్లా సమన్వయ అధికారి ఉమామహేశ్వరి, హసన్‌పర్తి, పరకాల, ఆత్మకూరు, ధర్మసాగర్, భూపాలపల్లి, హంటర్‌రోడ్డు, ఎల్కతుర్తి, వరంగల్ వెస్ట్, శాయంపేట, వర్ధన్నపేట, తదితర పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అద్దె భవనాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఉత్తమ అధ్యాపకులుగా ఆచార్య వెంకటరామిరెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

కేయూ భౌతికశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న ఆచార్య బైరు వెంకటరామిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. వెంకట్రాంరెడ్డి గతంలో కేయూ రిజిస్ట్రార్‌గా పరీక్షల నియంత్రణ అధికారిగా, అడిషనల్ కంట్రోలర్‌గా, భౌతికశాస్త్ర విభాగపు అధిపతిగా, పాఠ్యప్రణాళికా అధ్యక్షుడిగా, గోదావరిఖని పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు ఇతర పదవులను నిర్వహించారు. శాతవాహన యూనివర్శిటీ సైన్స్ డీన్‌గా కూడా పనిచేస్తున్నారు. ఆచార్య వెంకట్రామిరెడ్డి 62పరిశోధన పత్రాలను అంతర్జాతీయ జాతీయ సమావేశాలలో సమర్పించారు. పెద్దకొడెపాక గ్రామం వరంగల్ జిల్లాకు చెందిన ఆచార్య వెంకటరామిరెడ్డికి యూనివర్శిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్, భౌతికశాస్త్ర అధ్యాపకులు యూనివర్శిటీ అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు తదితరులు అభినందనలు తెలియచేశారు.



# గిరిజన విద్యాలయాలను సందర్శించిన పిఓ

**గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలు, దామరవంచ గిరిజన బాలుర గురుకులాన్ని ఐటిడిఎ ప్రాజెక్ట అధికారి చిత్ర మిశ్రా బుధవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయా పాఠశాలల భవన సముదాయాల పరిస్థితిని పిఓ పరిశీలించినట్లు తెలిసింది. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న బాలిలక ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన కిచెన్ షెడ్డుకు మరమ్మతులు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ దిశగా పనులు చేపట్టేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.



అదేవిధంగా బాలుర ఆశ్రమోన్నత పాఠశాల భవన సముదాయానికి సంబంధించి రూఫ్ లీకేజిని గుర్తించినట్లు తెలిసింది. అనంతరం దామరవంచలోని గిరిజన బాలురు గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన పిఓ అక్కడి భవన సముదాయాన్ని, డార్మెటరీహాల్స్‌ను పరిశీలించి ప్రిన్సిపాల్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. గుర్తించిన పనులకు సంబంధించి వెంటనే ఎస్టిమేషన్స్ తయారు చేసి పనులు పూర్తి చేయించాలని తన వెంట ఉన్న ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. పిఓ తన సందర్శనలో భాగంగా గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కూడా సందర్శించి అక్కడి సమస్యల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది.

# భారీ వర్షాల కారణంగా ఆర్టీసి వరంగల్ రీజియన్‌కు 1.50 కోట్లు నష్టం

### లక్ష30వేల కిలోమీటర్ల వరకు క్యాన్సిలేషన్

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరంగల్ రీజియన్‌కు ఒక కోటి 50 లక్షల నష్టం వాటిల్లిందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం హన్మకొండ బస్టాండ్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ రీజియన్‌లోని తొమ్మిది డిపోల నుండి ఇప్పటి వరకు సుమారు లక్ష 30 వేల కిలోమీటర్ల వరకు భారీ వర్షాల కారణంగా క్యాన్సిలేషన్ అయ్యామని అన్నారు. మంగళవారం నుండి కొన్ని రూట్లో బస్సులు తిప్పుతున్నామని అన్నారు. భద్రాచలం రూట్లో మహబూబాబాద్ వరకు నడుపుతున్నామని, అలాగే ఏటూరునాగారం, ఖమ్మం రూట్లలో బస్సులు నడుపుతున్నామని అన్నారు. గుంటూరు, విశాఖపట్నం, భద్రాచలం రూట్లో ఈ రోజు వరకు నడపడం లేదని పరిస్థితి బట్టి రేపటి నుంచి నడపనున్నామని అన్నారు. ఇతర రూట్లో ఎటువంటి ఇబ్బందులు లేవని యధావిధిగా బస్సులు నడుస్తున్నాయని ప్రభాతవార్తకు తెలియజేశారు. రీజియన్‌లో తొమ్మిది డిపోల అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు తాజా సమాచారం తెలుసుకుంటూ వారికి సూచనలు ఇస్తున్నామని అన్నారు. అలాగే గత నాలుగు రోజులుగా భారీ వర్షాలకు కూడా లెక్కచేయకుండా పనిచేసి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చిన ఆర్టీసి అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాలనా మానవ వనరుల విభాగానికి విరాళం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గజ్జెల రామేశ్వరం ప్రభుత్వ పాలనా విభాగం అభివృద్ధికి బుధవారం రూ.20వేలు విరాళంగా విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావుకు అందచేశారు. ఈసందర్భంగా ప్రొ.గజ్జెల రామేశ్వరం మాట్లాడుతూ విభాగం అధిపతి ప్రొ.పెద్దమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విభాగం పటిష్టతకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు ర్యాంపుల నిర్మాణం, సీసీకెమెరాల ఏర్పాటు, పరిశోధక విద్యార్తులకు విస్తృత ఉపన్యాసాలు, పచ్చదనం పరిశుభ్రత మొదలగు కార్యక్రమాల నిర్వహణ ద్వారా విభాగం అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈసందర్భంగా విభాగం ఉన్నతికి తనవంతు సహాయంగా ఆర్థికసాయం చేస్తున్నట్లు తెలియచేశారు. ఈసందర్భంగా ప్రొ.శ్రీనివాసరావు మాట్లాడుతూ విభాగం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని తెలియచేస్తూ ప్రొ.గజ్జల రామేశ్వరంను అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొ.చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు డా.ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా.మోహన్, పరిశోధక విద్యార్తులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన వారిని ఆదుకోవాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

భారీ వర్షాలకు నష్టపోయిన వివిధ వర్గాల వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి కోరారు. భారీ వర్షం కారణంగా రైతులు, చిరు వ్యాపారులు నష్టపోయారని, పేద కుటుంబాల వారు ఇళ్లు కోల్పోయారని అన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని, జీవనోపాధి కొరకు చిరువ్యాపారాలు చేసుకుంటున్న వారు కూడా భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయారని, దీంతో వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉందని, దీనిని ధృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నష్టపోయిన చిరువ్యాపారులకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇళ్లు కూలిపోయిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని, వరదలకు కొట్టుకుపోయి మృతి చెందిన వారి కుటుంబాలకు కూడా ప్రభుత్వం ఆర్థికసాయమందించాలని డిమాండ్ చేసారు. రైతులకు పంట నష్టపరిహారంతో పాటు రైతు బంధు కూడా ఇవ్వాలని వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.